అమృతాంజనవారి
తామరమందు
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
కావుంచు
దివ్యామృతం

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 281 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO మంగళవారం 13-1-1959 Reg. No. M. 1118 6 పుటలు 7 నయాపైసలు

అమెరికా రష్యాల మధ్య అణ్వస్త్ర పరీక్షల విరమణపై ఒప్పందం

అయూబ్ ఖాన్ ఆశలు అడియాసలే

మండల సంఘాలను సార్థకం చేయాలి

కాంగ్రెసు వాదులకు నెహ్రూ ఉద్బోధ

అభయంకర్ నగర్, జనవరి 11: మండల కాంగ్రెస్ సంఘాలను కాంగ్రెస్ వాదులు గట్టిగా బలపరచాలని, ఇప్పుడు కాంగ్రెస్ అధ్యక్షపదవినుంచి విరమిస్తున్న శ్రీ ఢేబర్ ఇందుకోసం గట్టిగా పనిచెయ్యాలని నిశ్చయించుకున్నారని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు తెలియజేశారు.

ఢిల్లీకి తూర్పు జర్మనీ ప్రధాని రాక

శ్రీ నెహ్రూతో సమావేశం

ఢిల్లీ, జనవరి 12: తూర్పు జర్మనీ ప్రధానమంత్రి డాక్టరు ఓటో గ్రోట్వాల్, పరిపక్వతేతరాన నేటి ఉదయం విమానంలో ఢిల్లీకి వచ్చారు. తూర్పు జర్మనీ విదేశాంగ మంత్రి డాక్టరు లోథార్ బోల్జ్ కూడా వచ్చారు.

విమానాశ్రయంలో శ్రీ యశ్పాల్ కపూర్, బి. వి. కేశ్కర్, శ్రీమతి అరుణా అసఫ్ అలీ, హుమాయున్ కబీర్, అధికారులు రాయబారులు శ్రీ గ్రోట్వాల్‌కు స్వాగతమిచ్చారు. పౌరసంఘం, బాలసంఘం, గ్రోట్వాల్ దంపతులకు పూలమాలలు వేశారు. ఢిల్లీలోని జర్మన్ పిల్లలు పతాకాలనుప్పగతిపూర్వకంగా ఊగించారు.

శ్రీ గ్రోట్వాల్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇలా చెప్పారు తమ స్వాగతానికి హార్దికజ్ఞత ప్రపంచ శాంతికోసం భారత ప్రజానీకం గొప్ప అండ. మేము ఇక్కడ ఉన్న విధులలో ప్రముఖులనేకులను కలుసుకుంటాము అ సంప్రదింపులు ప్రపంచ శాంతికి దోహదంచేయాలని ఉద్దేశం మాదు. తూర్పుజర్మనీ ప్రజలకుభిన్నాభిప్రాయాలుగల భారతీయులపట్ల అందరికీ శుభాకాంక్షలు"

శ్రీ గ్రోట్వాల్ మధ్యాహ్నం శ్రీ నెహ్రూను, డాక్టరు రాధాకృష్ణన్‌ను కలుసుకున్నారు.

నాగపూర్ నుంచి శ్రీ నెహ్రూ ప్రయాణం

నాగపూర్, జనవరి 11: శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఉదయం 11 20కి విమానంలో బయలుదేరి ఢిల్లీకి వెళ్లారు

రాష్ట్రాలనుంచి వచ్చిన మండల కాంగ్రెసు అధ్యక్షులను, 64 వ కాంగ్రెసు మహాసభకు వచ్చిన ప్రతినిధులను ఉద్దేశించి మాటాడుతూ, ఈ మండల కాంగ్రెసు సంఘాలను నిర్మించి ఢేబర్ ఒక మహా ఘనకార్యాన్ని సాధించారని నెహ్రూ చెప్పారు.

"ఈ రోజు సంవత్సరాలు కాంగ్రెసు అధ్యక్షుడుగా ఆయన చేసిన తక్కిన పనులన్నీ ఒక రెట్టు; ఇది ఒకటి ఒక ఎత్తు" అన్నారు

ఇప్పుడు ఈ సంఘాలు ఎట్లా పని చేస్తాయి అనేదానిమీద వాటియొక్క పారక్షత వ్యక్తం అవుతోందని, ఈ మండల సంఘాలు, పదయాత్రలు మొదలైన ప్రక్రియలవల్ల దేశంలో ప్రజలతోనున్న నిత్య సంబంధం ఏర్పడే అవకాశంవున్నదనిగూడా శ్రీ నెహ్రూ అన్నారు

ఆ అవంతరము ఈ పథిలో జాగ్రత్త తీర్మానాలను గురించి ఈ మండల్లు ఏమిచెయ్యాలన్న విషయాన్ని గూర్చి చర్చజరిగింది ఈ తీర్మానాలను అమలు పరచడంలో సంరాష్ట్ర కాంగ్రెస్ సంఘాలకు, జిల్లా కాంగ్రెస్ సంఘాలకు, ఈ మండల కాంగ్రెస్ సంఘాలకు మధ్య సహకార భావాన్ని పెంపొందించేందుకు మండల స్థాయిలో కార్యకర్తలకు శిక్షణ ఇవ్వవలసి వున్న అగత్యాన్ని గూర్చి ఇందులో చాలామంది మాటాడారు కాపరపక్షులు మండల కాంగ్రెస్ వ్యవహారాలలో తగినంత ఉత్సాహాన్ని చూపించడం లేదని కొందరు ఫిర్యాదులు చేశారు ఇప్పుడు ఈ ఎథిలోనారు విడుదలైన కొన్ని నూతన పలను శ్రీ ఢేబర్ ఆమోదించారు

శ్రీ నెహ్రూ ఈ పథిలో మాటాడుతూ, పానింగును గురించి, భూమి సంస్కరణలను గూర్చి, నాగపూర్ కాంగ్రెస్ ఆమోదించిన తీర్మానాలను గురించి 40 నిమిషాలపాటు వివరించి చెప్పారు

కుజ శుక్ర గ్రహాలకు అమెరికా రాకెట్లు: త్వరలోనే తయారు

రాండ్ కార్పొరేషన్ నివేదిక: వచ్చేనెల అలాత విమానం పరీక్ష

వాషింగ్టన్, జనవరి 11 వందలకు వందలు పౌనులు బరువుగల పరికరాలను అంగారక గ్రహంలోను, శుక్ర గ్రహంలోను దింపగల మహా అలాతా (రాకెట్ లు)లను అమెరికా తయారుచేసున్నట్లు తెలుస్తోంది

అయితే ఇటువంటి అంతరిక్షయానాలలో మనుష్యులతో అలాతాలను ఎప్పుడు పంపించేది ఇంకా తెలియరావటంలేదు

అమెరికాలో రాండ్ కార్పొరేషన్ అని ఒక సంస్థవుంది వీరు అమెరికా విమానబలం వారి అంతరిక్ష వ్యవహారాలను పరిశోధనలు చేసి పెడుతూవుంటారు ఇటువంటి పరిశోధనలకు సంబంధించిన ఒక నివేదికను వీరు నేడు ప్రకటించారు అందులో ఈ విషయాలు వున్నాయి

ఈ నివేదికలో వీరు తెలియజేస్తున్న ప్రకారం నిదుదల వేగంకంటే అధికమైన వేగంతో వదిలితే, ఇది సూర్యుడి దుటూ తిరగడానికి పోగలుతాయి అప్పుడు ఏ దిక్కుగా వీటిని పంపులు తున్నామన్నది గూడా పట్టించుకోవలసరంలేదు

ఇక కొద్దివిళ్లలో అంగారకుడు, శుక్రుడు దగరకుగాక, బుధుడు, బృహస్పతి గ్రహాల దగరకుగూడా అలాతాలను పంపించవచ్చునని వీరు ఇందులో పేర్కొన్నారు

రష్యాలో జరుగు పరిశోధనలను గురించి వ్రాస్తూ, త్వరలోనే వీరు మనుష్యుల్ని పైకి పంపించి, తిరిగి క్రిందకు దింపడానికిగూడా సాధనాన్ని కనిపెట్టి ప్రకటించగలరనే ఆశిస్తున్నాము, అని వీరు ఇందులో ఉటంకించారు

వచ్చే నెలలో X-15 అలాత విమానం పరీక్ష జరుగుతుంది ఇది గంటకు 8600 మైళ్ల వేగం చొప్పున భూమికి 100 మైళ్లి ఎత్తుగా ప్రయాణం చేయగలుగుతుంది.

కాశ్మీర్ చిరస్థాయిగా భారత భాగమని బక్షీ ప్రకటన

అభయంకర్ నగర్, జనవరి 11: కాశ్మీర్ భవితవ్యం విషయంలో పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ అయూబ్ ఖాన్ పెట్టుకొన్న ఆశలు ఇతఃపూర్వం పాకిస్తాన్ పాలించినవారి ఆశలవలెనే అడియాసలు కాగలవని కాశ్మీర్ ముఖ్యమంత్రి బక్షీ గులాంమహమ్మద్ నేడు ప్రకటించారు.

భారత జాతీయ కాంగ్రెసు 64 వ మహాసభల కార్యక్రమం ముగిసిన తరువాత కాశ్మీరు ముఖ్యమంత్రి ప్రసంగించారు "కాశ్మీరు ప్రజలు ఇదివరకే తమ భవితవ్యం నిర్ణయించుకొన్నారు కాశ్మీరు చిరస్థాయిగా భారతదేశంలో భాగంగా ఉంటుంది కొంతకాలం, ముద్రాసు, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల వలెనే కాశ్మీరు కూడా భారతదేశంలో చేరిన ఒక రాష్ట్రం" అని ఆయన అన్నారు

కాశ్మీర్, పంజాబ్ నదీజలాల విభజన వివాదాలు శాంతియుతంగా పరిష్కృతంకావిషయంలో పాకిస్తాన్ 'ఇతర మార్గాలు' అనుసరిస్తుందంటూ జనరల్ అయూబ్ ఖాన్ ఇటీవల చేసిన దడంగురించి ప్రస్తావిస్తూ బక్షీ ఇలా చెప్పారు: "అయూబ్ ఖాన్ సంగతి మాకు మా సంగతి అయూబ్ ఖాన్‌కు బాగానే తెలుసు ఒండొకరు అసదర్కగా అర్థంచేసుకొన్నాము ఒండొకరు మాటలనుకూడా పూర్తిగా అవగతం చేసుకొన్నాము. కాశ్మీర్ శాశ్వతంగా భారతదేశంలో భాగంగా ఉంటుందని జనరల్ అయూబ్ ఖాన్ ఖండితంగా తెలుసుకోవడం అవసరం కాశ్మీరు ఎప్పటికీఅయినా పాకిస్తాన్‌కు లభిస్తుందికాదనన్న ఆశకు ఆయన స్వస్తి చెప్పకొనవలసి ఉన్నది (హర్షధ్వానాలు)

సిద్ధాంతాలకు సంఘర్షణ

కాశ్మీర్ కేవలం భూమిఖండంగా పరిగణింపరాదు అక్కడ సిద్ధాంతాలకు యుద్ధం జరుగుతున్నది పరిహద్దుకు ఈవల ఉన్న ప్రజలు తానుమన్నిన సిద్ధాంతాలకోసం ప్రాణాలు నిలిచి ఉన్నంతకాలమూ పోరాడగలరు

"యుద్ధానికి దిగుతామంటూ జనరల్ అయూబ్ ఖాన్ చేసే బెదిరింపులు కాని, కిత్రుత్వంతో ఆయన ఉపయోగించే పదజాలం కాని భారతదేశానికి కొత్తకావు పాకిస్తాన్ నాయకులు అనేక సంవత్సరాలుగా ఈ విధంగా కత్తులు ఝుళిపిస్తున్నారు దీనికి భారతీయులు అలవాటుపడారు

"పంజాబ్ నదీ జలాలు, కాశ్మీర్ పాకిస్తాన్ మనుగడకే ప్రధానమని జనరల్ అయూబ్ ఖాన్ చెబుతున్నారు అయితే పాకిస్తాన్ ఇంతకాలం ఎలా నిలదిరున్నదా అనే ఆశ్చర్యం కలుగక మానదు

"ఈ ఏడాది పాకిస్తాన్‌లో పుష్కలంగా పండినట్లు వార్తలు వచ్చినవి పంజాబ్ నదీ జలాలు, కాశ్మీరు లేకుండానే పుష్కలంగా ఎలా పండినదో అర్థంకాగు పాకిస్తాన్ నాయకులలో ప్రచారమే కాని నిజమేమీ లేదని స్పష్టం ఈ విధ కాకపోతే లేదు అయినా గుర్తించకమానదు

"వ్యవసాయోత్పత్తి, పరిశ్రమల పెంపొందించడానికి కాంగ్రెసు మహాసభలో నిర్ణయాలు జరిగినవి ఇరిభారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని బలపరిచేవి పేరొకటంగ పాకిస్తాన్‌లో లాగడ వామపక్షతంత్రాన్ని ప్రజాస్వామ్యం పరిహసం అంతరించినది నియంత్రృత్వం నెలకొన్నది రాజ్యాంగ చట్టం రద్దు అయినది పాకిస్తాన్ బాధల నివారణకు సైనికపాలనమే మార్గమని ఆదేశం ప్రజలకు చెబుతున్నారు

"భారతదేశం సాధించిన అభివృద్ధి చూచి పాకిస్తాన్ అసూయ చెందుతున్నది కనుకనే పెదఎత్తున జాగిస్తున్న దేశ పునర్నిర్మాణ కార్యక్రమాలనుంచి భారతదేశం దృష్టి మరలించడానికి పరిహద్దు ఉల్లంఘించి, ఇతర విధాలుగా బాధించి కవ్వించడానికి పాకిస్తాన్ యత్నిస్తున్నది

కాశ్మీర్ అమ్మరాదు

"పాకిస్తాన్ ఈవిధంగా ప్రవర్తిస్తున్నప్పటికీ పాకిస్తాన్‌పట భారతదేశం స్నేహపదభావాలు మాత్రమే ప్రదర్శిస్తూ పాకిస్తాన్ నుంచినే కోరుతుంది ఈ పదార్థం అంతా చూచి ఇది మన అశక్తత మాత్రమేనని భావించడం పొరపాటు అంతేకూత్రంచేత పాకిస్తాన్ చేసే పనులన్నిటిని మనం సహిస్తామని కూడా అనుకోవరాదు భారతదేశంకాని, కాశ్మీరుకాని ఒకరు ఇచ్చే స్వాధీనం చేసుకగలిగిన లడూలు కావు ఇవి మహా కఠినమైన శిలలు ఢీకొన్న వారి తలలు బద్దలు కావాలే గాని ఈ శిలలు చలించవు"

భారత ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని, శ్రీ నెహ్రూను కొనియాడుతూ శ్రీ నెహ్రూ నాయకత్వం క్రింద భారతదేశం చేసిన కృషి ఫలితంగానే మూడవ ప్రపంచయుద్ధం నివారణ సాధ్యమైనదని బక్షీ చెప్పారు

శ్రీ ఢేబర్ నాయకత్వాన్ని కూడా కొనియాడుతూ అఖిలభారత కాంగ్రెసు సంఘం మరుసటి పర్యాయం కాశ్మీర్‌లో సమావేశాలు సమావేశం కావాలని బక్షీ విజ్ఞప్తిచేశారు

భూముల అన్యాక్రాంతం నిషేధిస్తూ పశ్చిమ పాక్ ప్రభుత్వ ఉత్తర్వు

లాహోర్, జనవరి 11 ప్రభుత్వం జిల్లాలో అనుమతిలేక సంక్రమించిన భూమి సంస్కరణలను ప్రకటించే పర్యంతం భూస్వాములు తమ భూములను అన్యాక్రాంతం చేయరాదని పశ్చిమ పాకిస్తాన్ ప్రభుత్వం నిషేధించింది

భూమి సంస్కరణలధియంలో పెద్ద భూస్వాములు తమ భూములను తమ బిడలకు, మిత్రులకు బదిలీ ఇస్తున్న కారణంచేత రాష్ట్ర ప్రభుత్వం ఈ దర్య జరపవలసి వచ్చినది

సోవియట్ ఉపప్రధాని ఆశాభావం

ఇక ప్రచ్ఛన్నయుద్ధాన్నికూడా నివారించుకోవాలని మికోయాన్ విజ్ఞప్తి

కాన్ ఫ్రాన్సిస్కో, జనవరి 10 అణ్వస్త్రపరీక్షా విరమణాన్ని గూర్చి రష్యాఅమెరికాలమధ్య ఒప్పందం కుదిరేటంత పరిస్థితి ఏర్పడిందని, ఇక ఇప్పుడు ప్రచ్ఛన్నయుద్ధ నివారణకు గూడా తగు ప్రయత్నాలు జరగవలసివున్నాయని, రష్యా ఉపప్రధాని అనాస్టాస్ మికోయాన్ నేడు ఇచ్చట పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ అన్నారు

"మీరు మానవులే మేము మానవులమే ఈరకమైన భావాన్ని పెంపొందించుకొని పరస్పరాయిలో ఒకళ్లం ఒకరం మాట్లాడుకుంటే, మని జరుగుతుంది"అని గూడా ఆయన ఈ సందర్భంలో విశదం చేశారు

అమెరికా రష్యాలమధ్య సంబంధాలు బాగుపడ్డాయి కనుక వాణిజ్య సంబంధాలను, పరస్పర యాత్రా సంబంధాలను పెంపొందించుకుని, ఇప్పుడు పుంజుకొని వున్న సంబంధాలను మరింత విశాలం చేసుకోవలసి వున్నదని ఆయన సూచించారు.

శ్రీ మికోయన్ ఈ పట్టణంలో దిగగానే, తూర్పు బికోపానుంచి పారిపోయివచ్చిన కొంతమంది జనం వ్యతిరేక ప్రదర్శనలు చేశారు యునివర్సిటీ యన్ థియాలాజికల్ పాఠశాల విద్యార్థులు శ్రీ మికోయన్‌కు స్వాగతంఇస్తూ ఊరేగింపు సాగించారు ఈ రెండు బృందాలవారికి కొంత ఘర్షణగూడా జరిగింది కోడిగుడ్లు గూడా విసురుకున్నారు. శ్రీమికోయన్ పత్రికావిలేఖరుగోష్ఠిలో ఈ ప్రదర్శనల సంగతిని, కమ్యూనిస్టు వ్యతిరేకులచేత ఇటువంటి ప్రదర్శనాలు చేపడియించడమే అమెరికాఖండం జీవితపద్ధతి అయినట్లయితే, ఇతరులకు అది అంతే అందంగా కన్పించదు మనం అంతే స్వాతంత్ర్యాన్ని కోరుకున్నాము అయితే ఆ స్వాతంత్ర్యం కాడీకు స్వాతంత్ర్యంకాదు; కాడీలనుండి స్వాతంత్ర్యం అయివుండాలి" అన్నారు

అమెరికాలో మీరు పర్యటిస్తూవుండగా జరిగిన సంఘటనలను గూర్చి మీ దేశం పత్రికలలో ఏమీ వడ్డం లేదేమని అడిగగా, నిజంగా అట్లా జరుగుతూవుంటే, మీరు మంత్రిత్వం అని శ్రీ మికోయన్ సమాధానం చెప్పారు అమెరికా సమాధానం చెప్పారు అమెరికా సమాధానమును పత్రికలు కొనాడుతున్నాయి అది మీరు మెచ్చుకోవాలి అన్నారు

"ఈ ప్రదర్శనలు తరచు అసహ్యంగా వున్నాయి వీటిని ఎవ్వరూ భారతదేశ చెయ్యకూడదు" అని గూడా ఆయన చెప్పారు

వ్యాపారపు ఒడంబడిక మికోయన్ సూచన

తగ శాంతి ప్రపంచ వాణిజ్య సంఘం వారు శ్రీ మికోయన్‌కు విందుచేశారు ఈ విందుకు దాదాపు 800 మందికి పైగా అతిథులు వచ్చారు ఈ సందర్భంలో మాట్లాడుతు శ్రీ మికోయన్ రష్యా అమెరికాల మధ్య వ్యాపారం పై అమెరికా ప్రభుత్వం విధించిన నిర్బంధాలు తొలగడం అవసరం అని విజ్ఞప్తి చేశారు ఏవిధంగా ఈ వ్యాపారం జరగాలో నిర్ణయించుకుంటూ ఒక ఒప్పందం ప్రాసుకోవడం గూడా మంచిదని సూచించారు వ్యాపారస్థులు చేరాపారాలు సాగించుకుంటు వుంటే ప్రపంచ వాణిజ్యం శాంతిజారితీస్తుందని అన్నదుడాజకీయ పేతలు గూడా వారిని అనుసరిస్తారు మీరు మమ్మల్ని గౌరవించండి మేము

(2 వ పేజీ చూడండి)

కేంద్ర ఆరోగ్య మండలిసమావేశాలు

పరిశీలించే అంశాలు

న్యూఢిల్లీ జనవరి 11 ఆరోగ్య మండలి సమావేశాలు ఈనెల 15 నుంచి 17 వరకు ఢిల్లీలో జరుగనున్నవి. విశ్వవిద్యాలయాల ధనసహాయ సంఘం పద్ధతిలో వైద్య విద్యాసహాయ సంఘం ఏర్పాటు సంగతి ఆ సమావేశాలలో పరిశీలనకు వస్తుంది వైద్య విద్యాసంస్థలకూ, వస్త్రప్రదర్శన మందిరాలకు మంజూరీ కేంద్రప్రభుత్వం కేటాయించే డబ్బును పంపిణీచేయడం వైద్యవిద్యాధనసహాయ సంఘం చేయవలసిన పని

సమావేశాలకు శాస్త్రాల ఆరోగ్య శాఖల మంత్రులందరూ హాజరౌతారు. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ డి. కె. కర్మార్కర్, అధ్యక్షత వహిస్తారు. అఖిల భారత వైద్యశాస్త్ర ఆరోగ్యమూ ఏర్పాటు, నమోదు కాని వృత్తులు వైద్యవృత్తి చేయకుండా నిషేధించడం వైద్యకళాశాలలో తెలివిని బట్టి విద్యార్థులను చేర్చుకోవడానికి వినియోగపడే నిబంధనలను తయారు చేయడం వంటి అంశాలను గూడా ఈ సమావేశాలలో కేంద్ర ఆరోగ్యమండలి పరిశీలిస్తుంది.

బరౌనీలో నూనెశుద్ధి కర్మాగారం నిర్మాణం

రు 28 కోట్లు ఋణంగా ఇవ్వడానికి రష్యా సమ్మతి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

న్యూఢిల్లీ, జనవరి 11 భారత ప్రభుత్వం కోరికమన్నించి, బీహార్‌లోని బరౌనీలో నెలకొల్పు సంకల్పించిన రెండవ నూనెశుద్ధికర్మాగారం నిర్మాణానికి ఆర్థికంగాను సాంకేతికంగాను కూడా సహాయంచేయడానికి సోవియట్ యూనియన్ అంగీకరించినట్లు తెలుస్తున్నది

ఈ కర్మాగారం నిర్మించడానికి 39 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు దానిలో 28 కోట్ల రూపాయలు విదేశీద్రవ్యం రూపంలో అవసరం కనుక సోవియట్ ప్రభుత్వం 28 కోట్ల రూపాయలు విదేశీద్రవ్యం రూపంలో ఋణంగా ఇవ్వవచ్చునని తెలుస్తున్నది

బరౌనీలో నిర్మించే నూనెశుద్ధికర్మాగారం 'డిజైన్స్' సోవియట్ యూనియన్ తయారుచేస్తుంది అవసరమైన యంత్రపరికరాలను, ఇతరవస్తువులను సరాఫరా చేసుంది కర్మాగారాన్ని నిర్మించి, నూనెశుద్ధి ప్రారంభం అయ్యేటట్లు చూడడానికిగూడా తోడ్పడుతుంది

ఆర్థికశాస్త్ర రష్యా ఇచ్చిన ఋణం దృష్ట్యా భారతదేశానికి ఇచ్చే ఋణానికికూడా పటీ మాటికి కొందరున్నత వంతులు ఉండవచ్చు

డబ్బు ఇచ్చిన నూరుసంవత్సరాలకు గాని తిరిగి చెల్లించడం ప్రారంభం కాదు ఆ తరువాత విడు వాయిదాలలో తిరిగి చెల్లించవలసి ఉంటుంది.

సోవియట్ సహాయాన్ని భారత ప్రభుత్వం అంగీకరించడం తథ్యం

కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఢేబర్ చేసిన సేవ

నెహ్రూ ప్రభృతుల ప్రశంస: రాజీనామా ఆమోదం

అభయంకర్ నగర్, జనవరి 11 కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్ రాజీనామాను ఆమోదించారు. ఆయన కాంగ్రెసుకు చేసినసేవనుగురించి శ్రీ నెహ్రూ ప్రభృతి మహాజాయకులు ప్రశంసాపూర్వకంగా మాటాడారు

హైదరాబాదులో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ సంఘం సమావేశంలో కాంగ్రెస్ సంస్థలో పెద్దపదవులను ఎవ్వరూ ఒక్క సంవత్సరానికి మించి వహించకూడదని చేసిన తీర్మానాన్ని అనుసరించే, శ్రీ ఢేబర్ ఇప్పుడుతప్పదని నుంచి విరమిస్తున్నారు

ఇప్పుడు ఈ శ్రీ ఢేబర్ మండల కాంగ్రెసు సంఘాల నిర్మాణకృషిలో పనిచేస్తారు

శ్రీ ఢేబర్ స్థానానికి కాంగ్రెసుకు కొత్త అధ్యక్షుణ్ణి త్వరలోనే ఎన్నుకుంటారని ఎవరు ఆపదుకి ఎన్నిక అయినా, తమంతా ఆ అధ్యక్షుణ్ణి గౌరవిస్తూ, ఆ అధ్యక్షుని నాయకత్వాన్ని శిరసావహిస్తామని శ్రీ నెహ్రూ నేడు వివరించారు

ఇంతలో మరువలేం

జరిగిన పరిణామాలు శ్రీ ఢేబర్ కాంగ్రెసుకు చేసిన పనిని మెచ్చుకుంటూ ప్రధానమంత్రి ఇల్లా అన్నారు కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీ ఢేబర్ చేసినసేవను ఇప్పుడప్పుడే మరిచిపోవడం సాధ్యంకాదు ఆయనసమర్థనాయకత్వంక్రింద కాంగ్రెస్ ఎన్నో ప్రయోగాలను నిరాయాసంగా తీసుకుంది ఆయన తీర్మానం అట్లా అజరామరంగా నిల్చిపోతుంది ఈ సంవత్సరాలలోను కాంగ్రెస్‌లో ఏర్పడ్డ కార్యక్రమాలను ఒక్క శ్రీ ఢేబర్ తప్ప, మరెవ్వరూ సరిగా పరిహరించలేకపోయేవారేమోనన్నా అంతలో అతిశయోక్తి ఏమీ లేదు

బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ చవన్, శ్రీ హెచ్ సి దాసప్ప ప్రభృతులు గూడా శ్రీ ఢేబర్‌ను ప్రశంసిస్తూ మాటాడారు

శ్రీ ఢేబర్ ఈ ప్రశంసా ప్రసంగాలకు సమాధానం ఇస్తూ ఇల్లా అన్నారు, కాంగ్రెస్ అనే మహాసైన్యంలో మనం అందరం సైనికులం, దీనికి మండిటే పర్దారు ఆయన మనకు అన్నగారు ఆయనవలెనే చూస్తూ, ఆయన చెప్పే చేతల్లో నడుస్తూ, ముందుకు పోతున్నాము మహాత్మాగాంధి చనిపోయిన పదరోజుల్లో మనకు ఆయన మనకు అన్నగారు మనసెయ్యము "మనసఖుడు" ఆయన అండచూచుకొనే మనం ఏమిచేసినా చెయ్యగలుగుతున్నాము

అతిత్వాత శ్రీ ఢేబర్ శ్రీ నెహ్రూను, పండితపంత్‌ను, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని కౌగలించుకొన్నారు

ఇదంతా జరిగినతర్వాతనే 64 వ కాంగ్రెస్ మహాసభ ముగిసింది

పాదయాత్రకు నెహ్రూ సంసిద్ధత

జనసమూహాలను తప్పించుకొడమే పెద్దచిక్కు

అభయంకర్ నగర్, జనవరి 11 తాను పర్యటించడానికి వీలులేని కొన్ని చిక్కుల వ్యవహారమే అయినా పాదయాత్ర చేయడానికి యత్నిస్తానని ప్రధాని శ్రీ నెహ్రూ ఇవ్వాళ చెప్పారు మండల కాంగ్రెసు అధ్యక్షుల సభలో శ్రీ నెహ్రూ ఇలా చెప్పారు "పాదయాత్ర చేయగలబలం కొంత నాకు ఉన్నది మరిచిక్కు ఏమంటే కొన్ని ఏర్పాటులు చేశారు అయేర్పాట్లు చేసిన బాధ్యత దేశీయాంగశాఖ మంత్రిదే కనీసం యాభైమంది పోలీసులయినా నాచెంటవస్తారు చాలామంది ప్రజలు వస్తారు ఇక్కడి వస్త్రప్రదర్శనం చూడటమే నాకు చాలా చిక్కాయింది చివరికి ఎట్టాయితేనేం ఇయతికి కాగలిగాను"

కాంగ్రెసువాదు అందరూ పాదయాత్రలు చెయ్యాలని కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఇటీవల ఇచ్చిన ఆదేశం సందర్భంలో శ్రీ నెహ్రూ పైవిధంగా చెప్పారు

హరాత్ దండయాత్రలపై చర్చలు: రష్యాకొత్తసూచన

మాస్కో, జనవరి 11: హరాత్ దండయాత్రల నివారణాన్ని గురించి జనీవాలో జరుగుతూ జరుగుతూ ఆగిపోయిన మంతనాలను తిరిగి ప్రారంభం చెయ్యాలని సూచిస్తూ రష్యా పంపిన ప్రతిపాదనలు నిన్న అమెరికా రాయబారికి అందినట్లు ఇక్కడి అమెరికన్ వర్గాలవారు చెబుతున్నారు

"సంక్రాంతి"
పండుగకు మా అభినందనలు
'కోప్-ఫాబ్రిక్సు'
చేనేత వస్త్రములనే సంక్రాంతికి కొనండి.
— ★ —
రూపాయి 1 కి 0-6 నయాపైసలు చొప్పున
రిబేటు ఇంకా యివ్వబడుచున్నది.
★ ... ★ ...
మా విక్రయశాలలు ఆంధ్రప్రదేశ్ మంతటనూ, మరియు మద్రాసు, బెంగుళూరు, బెరహంపూరు, మరియు కటక్ నగరములలో కలవు
.. ★ ... ★ ... ★ ..
ఆంధ్రదేశ చేనేత సహకార సంఘము
గవర్నరుపేట—విజయవాడ-2.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు
డిపార్టుమెంటు

పని పేరు: కంచాలమ్మ కెరువు పు॥ 1 పేరు చే యుంటకు - రాయచోటి తాలూకా, కడపజిల్లా

సూపరింటెండింగ్ ఇంజనీరుగారి ఆఫీసులో 31-1-59 సా॥ 4 గంటవరకు పైపనికి రే 2 ఫారములో సీల్డు టెండర్లు తీసుకొనబడును

టెండరు డ్యాకుమెంట్లు

అప్లికేషన్లు ఆఖరు తేది 16-1-59

టెండరు డ్యాకుమెంట్ ఖరీదు యా 10-20 న పై టెండరు సరాసరి తుదిమొత్తము రు 6250 లు

యం. బఖీయుద్దీన్ అహ్మద్ ఖాన్
సూపరింటెండింగ్ ఇంజనీరు,
సెలూరు సర్కిలు

టెండరు నోటీసు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మోటారు వెహికిల్స్ డివిజన్, వాగ్దేవీ సహకార్ డాంవారు నిజపురివాస్తు, పలగొండ జిల్లా, ఆంధ్రప్రదేశ్ ఇండలి తమ ఆఫీసులో యీ క్రింది పనులకు సీలు చేసిన టెండర్లు 28-1-59 సా॥ 4 గంటల వరకు అంగీకరించి ఆరో దినము సా॥ 4 గంటలకు బాగులైన టెండర్లు పరీక్షింపబడు ప్రాథమిక తాలూకా ఎ, కంట్రాక్టర్లున్నూ, లేక ఆంధ్రప్రదేశ్, మరియూ యితర రాష్ట్రాలు మరియు కేంద్ర పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు కంట్రాక్టర్లు రేడరు పై పనికి టెండర్లు పంపుటకు అర్హులు టెండరు షెడ్యూల్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మోటారు వెహికిల్స్ డివిజన్ వారినుండి 10-1-59 నుండి 28-1-59 వరకు రెండు దినములు కలిసి ఆఫీసు పనిచేయు రోజు దినములలో పనిని పెట్టు 1 టికి రు 5-10 వంతున చెల్లించి పొందవచ్చును.

కంట్రాక్టు ఫారం: బంక్ పేపర్ పై రాయబడిన కాలము: 1959 మే నెలాఖరువరకు

పని పేరు: కులాసా గ్రామంనకు కృష్ణా నదినుండి ఇసుక (గ్రావెల్) తవ్వి తీసుకొనుట మీద పనిచేయుట కు నిర్ణయించిన స్థలాలకు చేర్చుట.

బయానా సొమ్ము రు 2,180

ప్రకటన

(శ్రీమతి వసంతరావు, నీలమ్మ, పుష్పావతి)

శ్రీమతి చంద్రయ్య S/o పున్నయ్య, కనులాపురం గ్రామం కాపరస్తులమైన్నూ, యీమె చంద్రయ్యగారి భార్య అయిన నీలమ్మ అనే పేరుగల మేము యీ క్రింది విధముగా తెలియపర్చుచున్నాము

నా భర్తగారైన యీమె చంద్రయ్య ప్రథమములో గుడివాడ తాలూకా అన్నవరం గ్రామంలో కాపురము వుంటూయున్నారనిన్నీ నా భర్తగారు వారి పోదరుడు విభక్తులై ఆస్తులన్నింటిని పంచుకొని యున్నారనిన్నీ పైపరిగా ఆస్తి విభజించుకొన్నపిదప నా భర్తగారు పక్రమము గా క్షయ రోగము గా క్షయ రోగము చేయించుకొనవచ్చిన అయినప్పటికి నా భర్తగారు ఖర్చుచేయుచు వస్తూయున్నందున మేము పుట్టినింటి కుటుంబమువారు నా భర్తగారిని పక్రమమైన మార్గములో పెట్టి ఆస్తిని కాపాడుకొనవలసిన తిలంపులో సదరు అన్నవరం గ్రామంలోని ఆస్తిని నా భర్తగారితో విక్రయించిన్నీ, యితర పైకము చెలిమున్ను కొప్పర్లగ్రామంలోని R S No 107/1, 2 లో యు 5-13 లు తోటిపల్ల పుభూమిని 14-2-1957 సం॥ తేదిని రిజిస్టరు క్రయ దస్తావేజు ఖరీదు చేయించివున్నాము. దర్మిలా కూడా నా భర్తగారి ప్రవర్తనలో ఎట్టి మార్పులు రాక యథాప్రకారం విచ్చలవిడిగా తిరుగుతూ నా యొక్కయు నా పిల్లలయొక్కయు యోగక్షేమములు విచారించకయుంటూవున్నందున డబ్బు ఖర్చు ఎక్కువ అయి పోయి సంగతుల పెదలందరు చేరి ఆస్తి జాయింటుగా వుండుట నా మెరుకు కమారు వకు లాభదాయకము కాదనిన్నీ నా మైదరు కుమారుడు వసంతరావుకు వేసు గార్డియన్ గావుండిన్నీ ఆస్తిని తుంగభద్రి 1958 సం॥రంలో మే నెలలో జరిగివున్నది సదరు ఎంపిణీలో నా మైదరు కుమారుడు వాటాయ 2-50 లున్నూ నా కుమారె వివాహము పోషణ ఖర్చులకున్నూ, నా పోషణ కున్నూ కలసి అదనంగా యు 0-63 లున్నూ ఏర్పాటుచేసి వరకే యు 3-13 టన్నూ తూర్పు వైపున విడగొట్టి యున్నారు సదరు పడమరభాగమున యు 2-00 లు నా భర్తగారు తన వాటా క్రింద తీసుకొనియున్నారు సదమర భాగమునవచ్చిన వాటాను వారు అనుభవిస్తూ వున్నారు

పై పరిస్థితులలో నా భర్తగారు తన వాటాకు గచ్చిన భూమిని యితరులకు బేరము పెట్టుచుండిగా సదరు విషయము తెలిసి సదరు ఆస్తిని రాజులపాటి అది శేషులు కోరగా అయినవారికి విక్రయించి స్వాధీనము చేసియున్నాడు యిటీవల నా కుమారుడు కుమారెకున్నూ తిరని బకము కలుగచేయు తిలంపులో మా కుటుంబమునకు విరోధుల సలహా సంప్రదింపులతోనున్ను నా మైదరు కుమారుడు కుమారెకున్నూ నాకున్నూ యివ్వబడిన ఆస్తికి సమము కలుగచేసి అన్యాక్రాంతము చేయు తిలంపులో యున్నట్లు నాకు తెలియవచ్చినది కనుక అట్టి అన్యాక్రాంతములు నా భర్తగారు ఏమిచేసినను అని మైదరు కుమారుడు గా టా పైన యున్నూ నా కుమారెకు సేకరించున్నూ పోషణకున్నూ కుమారెకు సుఖా ఖర్చుల క్రింద భూమి పైన న్నూ ఎంతమాత్రము చెల్లనేరదని చెప్పనూ మాలముగా తెలియపర్చుడ

యీదే నీలమ్మ

క్రీడారంగం

జయసింహ 138 పరుగులు

హైదరాబాదులో రన్‌జీట్రోఫీ క్రికెట్ పోటీలో మద్రాసు ఆధిక్యం

మదరాసు, జనవరి 12 రన్‌జీట్రోఫీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ దక్షిణమండలం లీగ్ పోటీలో ముదటి ఇన్నింగ్సులో మద్రాసుజట్టు హైదరాబాదుకన్న 12 పరుగులు అధికంగాచేసి దక్షిణమండలం లీగ్‌లో గెలుపొందారు ఇక్కడి కార్పొరేషన్ స్టేడియంలో జరిగిన ఈపోటీ గత సాయంకాలం సమాప్తమైనది

నిన్న లంచ్ విరామ సమయానంతరం హైదరాబాదు మొదటి ఇన్నింగ్సులో 271 పరుగులకు అవుటు అయ్యారు మద్రాసుజట్టు మొదటి ఇన్నింగ్సులో 283 పరుగులు చేశారు

హైదరాబాదు ఇన్నింగ్సులో జయసింహ 138 పరుగులు చేశారు జయసింహ మొత్తం 320 నిముషాలపాటు బాట్ చేశారు పది ఫోర్స్ కొట్టారు చేశారు ఆయన అవుటు అయిన తరువాత హైదరాబాదు ఇన్నింగ్సు ఇసే సమాప్తమైనది. రతిమ్మా అటగాళ్ళలో సాలీమ్ అహ్మద్ (46) సమర్థంగా బాట్ చేశారు

ఆట ముగిసేసరికి మద్రాసు జట్టు రెండవ ఇన్నింగ్సులో 101 పరుగులకు 7 వికెట్లు కోల్పోయారు

ఈ పోటీలో మద్రాసుకు అయిదు పాయింట్లు, హైదరాబాదుకు మూడు పాయింట్లు లభించినవి

స్కోరు వివరాలు: మద్రాసు మొదటి ఇన్నింగ్స్—283 (ఎ జి మిల్కా సింగ్ 199, జయసింహ 102 పరుగుల కు 3, జయరామ్ 86 పరుగులకు 6, సులాం అహ్మద్ 84 పరుగులకు 2)

హైదరాబాదు మొదటి ఇన్నింగ్సు

వెంకటరావు (కుమార్)	25
నాయిక (కుమార్)	21
జయసింహ (రామకృష్ణన్)	138
శ్రీరామ్ (పటేల్)	57
బిరాజా (పటేల్)	18
రామకృష్ణ (కుమార్)	51
హబీబ్ అహ్మద్ (పటేల్)	46
రఫియుద్దీన్ (పటేల్)	88
సులాంఅహ్మద్ (రామకృష్ణన్)	10
కృష్ణమూర్తి (పటేల్)	0
జయరామ్ (బాట్ అవుటు)	0
ఎక్స్ట్రా	18
మొత్తం	371

బౌలింగ్ వివరాలు:

కె రామకృష్ణన్	33.5-6-85-2
బి. ఎస్ ఆల్వా	15-5-32-0
పటేల్	33-11-72-5
కృపాల్ సింగ్	18-6-35-0
కుమార్	45-8-126-3
గోపీనాథ్	1-1-0-0
పి ఎస్ మణి	1-0-8-0

మద్రాసుజట్టు రెండవ ఇన్నింగ్సు

పటేల్ (కృష్ణమూర్తి)	27
పి ఎస్, మణి (కృష్ణమూర్తి)	28
గోపీనాథ్ (కృష్ణమూర్తి)	6
ఎస్. బాలకృష్ణన్ (కృష్ణమూర్తి)	0
మిల్కా సింగ్ (జయసింహ)	16
జి రాఘవన్ (జయసింహ)	4
బి ఎస్ ఆల్వా (జయసింహ)	0
రామకృష్ణన్ (బాట్ అవుటు)	6
కృపాల్ సింగ్ (బాట్ అవుటు)	7
ఎక్స్ట్రా	12

ఆట ముగిసేసరికి 7 వికెట్లకు 101

బౌలింగ్ వివరాలు:

జయసింహ	12-6-18-3
శ్రీరామ్	7-0-30-0
కృష్ణమూర్తి	14-4-20-4
హబీబ్ అహ్మద్	4-0-14-0
నాసిర్ అహ్మద్	2-0-5-0
రామకృష్ణన్	1-0-2-0

సర్వీసెస్ గెలుపు

జాతీయ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్

బెంగుళూరు, జనవరి 11: జాతీయ బాస్కెట్ బాల్ ఛాంపియన్‌షిప్ పురుషుల పైనల్ పోటీలో ఈ వేళ సర్వీసెస్ జట్టు 64-59 పాయింట్లతో మెనూరును ఓడించి టాడ్ మెమోరియల్ ట్రోఫీ గెలుపొందారు సర్వీసెస్ జట్టు క్రిందటి ఏడాది కూడా ఈ ఛాంపియన్‌షిప్ గెలుపొందారు

స్త్రీల పైనల్ పోటీలో పశ్చిమ బెంగాల్ జట్టు 85-29 పాయింట్లతో మైసూరును ఓడించారు పశ్చిమ బెంగాల్ జట్టు ఇప్పటికి వరుసగా యీదు సంవత్సరాలు ఈ ఛాంపియన్‌షిప్ గెలుపొందారు

పురుషుల ఫైనల్‌లో సర్వీసెస్ సింగ్ (సర్వీసెస్) అందరికన్నా గొప్పగా ఆడి మొత్తం 47 పాయింట్లు స్కోరు చేశారు

స్త్రీల ఫైనల్‌లో గెలుపొందిన పశ్చిమ బెంగాల్ జట్టుకు బహుమతి లభించినది

బొంబాయి జట్టు 75-58 పాయింట్లతో పంజాబ్‌ను ఓడించి పాఠశాలల ఛాంపియన్‌షిప్ గెలుపొందారు

రన్‌జీ ట్రోఫీ క్రికెట్

బొంబాయి, బరోడాల పోటీ డ్రా

బొంబాయి, జనవరి 11: రన్‌జీ ట్రోఫీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ పశ్చిమ మండలం లీగ్ క్రికెట్ పోటీలో రెండవరోజు నేడు ఆటముగిసేసరికి సుహోరామ్ జట్టు మొదటి ఇన్నింగ్సులో 386 పరుగులకు అవుటయ్యాడు. కాపన్ ఆర్ జి సడ్కర్ణి 167 పరుగులు చేశారు. అయిదవ వికెట్‌కు సడ్కర్ణి, రావుసాహెబ్ ఘాస్టే కలిసి 205 పరుగులు చేశారు

గుజరాత్ జట్టు మొదటిఇన్నింగ్సులో 268 పరుగులు చేశారు.

కృష్ణన్ గెలుపు

అలహాబాద్ జనవరి 11: మధ్య భారత లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్ పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో నేడు జాతీయ ఛాంపియన్ ఆర్ కృష్ణన్ 4-6, 6-1, 6-1, 6-2 స్కోరుతో పి లాల్‌ను ఓడించారు

ఆసియా ఛాంపియన్ టి అల్రిక్ (డెన్మార్క్), లెగెన్‌స్టయిన్ (పశ్చిమ జర్మనీ) కలిసి పురుషుల డబుల్స్ ఫైనల్‌లో ఆర్ కృష్ణన్, ఆక్టార్ అలీలను ఓడించారు స్కోరు 3-6 6-4, 6-3, 9-7

జి బదరీ, వి భావన్ జానియర్ డబుల్స్ ఫైనల్‌లో ప్రభాకర్, డి బదరీలను ఓడించారు స్కోరు 6-3, 6-8

టాప్‌క్లియరీ గెలుపు

మద్రాసు, జనవరి 12 జాతీయ బిలియర్డ్సు ఛాంపియన్‌షిప్ పోటీలలో నిన్న టాప్‌క్లియరీ (ఆస్ట్రేలియా) 1506 1252 పాయింట్ల స్కోరుతో టి ఎ సెల్వరాజ్‌ను ఓడించారు

ఫైనల్‌లో కియరీక్, ప్రపంచ అమెచ్యూర్ ఛాంపియన్ విల్సన్ జోన్స్‌కు పోటీ జరుగుతుంది

నిన్నటి పోటీలో చెప్పదగిన చేస్సు క్లియరీ—119 68, 186, 91, 61, 87 240, 58, 102

సెల్వరాజ్—53, 59, 51, 70, 149, 93, 67, 91

సికిందరాబాదు జట్టు గెలుపు

రాజమండ్రి, జనవరి 10 ఇక్కడి న్యూనిసిపల్ స్టేడియమ్‌లో జరుగుతున్న డాక్టర్ సుంకర శ్యామి జాయదేవు మెమోరియల్ కప్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో గత సాయంకాలం సికిందరాబాదు కేంద్ర రైల్వే జట్టు 3-2 గోల్సుతో కోలార్ గోల్డు ఫీల్డ్సు జట్టును ఓడించారు

సికిందరాబాదు జట్టు ప్రథమార్థంలో మూడు గోల్సు చేశారు సికిందరాబాదు తరఫున హందూ రెండు గోల్సు, దేవదాస్ ఒక గోలుచేశారు

ద్వితీయార్థంలో కోలార్ జట్టుదే పైచేయిగా ఉన్నది ఆ కాలంలో కోలార్ తరఫున జేనిడి, వరదరాజు చెరొక గోలు చేశారు.

సికిందరాబాదు జట్టుకు అప్పలరెడ్డి, కోలార్ జట్టుకు అరకరాజు వాయకత్వం వహించారు (స్వ వి)

పోలో పోటీలలో మద్రాసుజట్లు గెలుపు

మద్రాసు, జనవరి 11 ఇక్కడి ఐలాండ్ గ్రౌండ్సులో నిన్న రెండు ఎగ్జిబిషన్ పోలో ఆటలు జరిగినవి, మొదటి పోటీలో మద్రాసు 'ఎ' జట్టు 7 4 గోల్సుతో రక్షణ పరిషత్తు 'ఎ' జట్టును ఓడించారు జట్టు: మద్రాసు 'ఎ'—ఎ కె ముత్తయ్యా, ఎమ్ ఎ ఎమ్ రామస్వామి, కర్నల్ బేగ్, కిసాల్దార్ హరభజన్ సింగ్ రక్షణ పరిషత్తు 'ఎ'—కాడెట్ కోచర్, కాడెట్ కలాన్, కాడెట్ మెహరా, మేజర్ గోవిందసింగ్.

రెండవ పోటీలో మద్రాసు 'బి' జట్టు 7 2 గోల్సుతో రక్షణ పరిషత్తు 'బి' జట్టును ఓడించారు

జట్లు మద్రాసు 'బి'—మిక్కి తిమ్మయ్య, బి భాస్కర్, విజయ్ స్వామినాథన్, ఎమ్ బి ప్రకాశ్

రక్షణ పరిషత్తు 'బి'—కాడెట్ పరమ్వీర్, కాడెట్ బి కె నాయర్, కాడెట్ బి సి సింగ్, కాపన్ కమాండో

నాల్గవ టెస్ట్

కాప్టన్‌గా అమరనాథ్‌ను ఎన్నుకోవాలని సూచన

వారణాసి, జనవరి 10: వెస్ట్ ఇండీస్‌తో రతిమ్మా రెండు క్రికెట్ టెస్టులలోను పాల్గొనే భారత జట్టు కాపన్‌గా సులాం అహ్మద్ స్థానంలో లాలా అమరనాథ్‌ను ఎన్నుకోవాలని విజయనగరం మహారాజ కుమార్ విజయ (విజ్జీ) సూచించారు సులాం అహ్మద్ కాప్టన్‌పదవికి నా జీ నామా ఇచ్చారు. భారత జట్టులో విజయ్‌మంజారేకర్ చేర్చుకోవాలనికూడా డాక్టర్ విజయ సూచించారు

రాష్ట్రవార్తలు

విజయనగరం

ఈ పురపాలకసంఘం ఏర్పాటు చేసిన ఫల, పుష్ప ప్రదర్శనానికి శ్రీ వసంతరావు వెంకటరావు ప్రారంభోత్సవం జరిపారు ఆఖరిరోజు బాల సభ కలెక్టర్ శ్రీ సి శ్రీనివాసశాస్త్రి అధ్యక్షతను జరిగిన సభలో ప్రదర్శనంలో గెలుపొందినవారికి బహుమతులు పంచిపెట్టారు పురపాలక కమిషనర్ శ్రీ వి సుబ్బయ్యచౌదరి ఇలాటి ప్రదర్శనాల ఆవశ్యకతనుగురించి ప్రసంగించారు

నిజామాబాద్

ఈ పట్టణంలో ఈ నెల 8 వ తేదీన లలితకళామండలి ఒకటి ఏర్పాటు అయింది దీనికి అధ్యక్షుడుగా శ్రీ ఐ ఎస్ కర్మ, ఉపాధ్యక్షుడుగా, కోశాధికారిగా శ్రీ వి సూర్యనారాయణరావు, కార్యదర్శిగా శ్రీ జి బాలయ్య, పాలకవర్గసభ్యులుగా సర్వశ్రీ ఎస్ ఎల్ శాస్త్రి, ఎం జానకీభూషణరావు, వై శేషగిరిరావు, పి సత్యనారాయణ, ఎం రామకోటీశ్వరరావు, సి హెచ్ నారాయణరాజు, ఎం నారాయణమూర్తి ఎన్నికైనారు

ఆళ్లగడ్డ

ఇక్కడి తాలూకా కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఆవరణలో కట్టించిన పి డబ్ల్యు డి ఆఫీసుకి ఈ నెల 1-వ తారీఖున సభ్యుడు శ్రీ పి పి తిమ్మారెడ్డి ప్రారంభోత్సవం చేశారు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ పి మానమంతరావు అధ్యక్షతవహించారు సర్వశ్రీ పి పుల్లారెడ్డి, శివరామయ్య సుందరలాల్, వై మద్దిలేటిరెడ్డి ప్రసంగించారు.

దొప్పలపూడి

అభినవ శిక్షణ శ్రీ తుమ్మల సీతారామమూర్తిచౌదరి 58-వ జన్మదినోత్సవం పండర్వంలో వారిని ఈ వూరు పిలిపించి శ్రీ పటిమాటి సుబ్బయ్య దంపతులు ఈ సత్కారంచేశారు పిమ్మట శ్రీ ఓగేటి పశుపతి అధ్యక్షతను జరిగిన సభలో పరివ్రాజక భిటారక శుద్ధచైతన్య స్వామి కవిని ఆశీర్వదించారు సర్వశ్రీ కొండెపిటి వెంకటకవి, తిమ్మ సత్యనారాయణరాజశేఖరం, జాస్తి వెంకటసరసయ్య, జాగర్లి సురప్రసాదరావు, తోటమూర వెంకటేశ్వరరావు, ఉప్పల నాగేశ్వరరావు ఉప్పల నాగయ్య, గద్దె వీరరాఘవమ్మ, దొప్పలపూడి వెంకటరత్నం, శ్రీ తిప్పల్లి వెంకటరత్నం, సామలపాటి తోటయ్య, యుప్పాళ్ళ నాగేశ్వరరావు, దాసరి సోమయ్య, కుమ్మె సీతారామయ్య, జాస్తి సత్యనారాయణ, కుమ్మె ఆదికేశవమ్మ కన్నెగంటి విరభద్రాచార్యులు పాల్గొన్నారు సాయంకాలం శ్రీ వెంకటకవి అధ్యక్షతను కవిసమ్మేళనం జరిగింది

రాయదుర్గం

ఈ తాలూకా సోమలాపురంలో ఇటీవల ప్రముఖ కాంగ్రెసు వాది ఆసూరు ఓబళాచార్యుల అధ్యక్షతన బాపు డెవలప్‌మెంటు కార్యక్రమము ప్రారంభించబడెను అనంతపురం జిల్లా అసిస్టెంటు హెల్తు ఆఫీసరు జాగీరజ రావు, తాలూకా హెల్తు ఆఫీసరు శ్రీ కేశం గోవిందరాజులు శెట్టి మాట లాడిన తరువాత గ్రామ పంచాయితీ వైస్ ప్రెసిడెంటు శ్రీ కోమారప్ప అభినందనా అర్పించారు.

"సమాజ సేవపట్ల శ్రద్ధ వహించండి"

మహిళలకు కేరళ గవర్నరు విజ్ఞప్తి

కోట్టాయం, జనవరి 11: ఇతర జాతీయ నిర్మాణ కార్యక్రమాలపట్ల పురుషులు తమ శక్తి సామర్థ్యాలను వినియోగించడానికి వీలుగా సమాజ సంక్షేమ కార్యక్రమాలలో మహిళలు అధిక శ్రద్ధవహించాలని కేరళ గవర్నరు డాక్టరు బూర్గులు రామకృష్ణారావు అన్నారు

కోట్టాయం మహిళాసమాజం కొత్త భవనానికి కేరళ గవర్నరు నేటి మధ్యాహ్నం ప్రారంభోత్సవం చేశారు

నూలు వడకడం, నేత, దర్జీపంట పనులద్వారా మహిళలు సంపాదించే డబ్బు ఆర్థికస్థితి బాగుచేసుకోడానికి, చాలా ఉపయోగపడుతుందని గవర్నరు రామకృష్ణారావు అన్నారు ఈ సమాజం దినదినాభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నానన్నారు

గవర్నరు మరియు ఇతర అతిథులకు సమాజం అధ్యక్షురాలు శ్రీ దేవకీ గోపీదాస్ స్వాగతం చెప్పారు సభికులు శ్రీమతి జాన్ మత్తియ్ అధ్యక్షతన వహించారు

రహదారుల కాంగ్రెసు నూతన కార్యవర్గం

హైదరాబాదు, జనవరి 11 భారత రహదారుల కాంగ్రెసు 28 వ మహాసభ ఈ వేళ ఇక్కడి సమాప్తమైంది

నిన్న ఎన్నికైన కేంద్రమండలి ఈ వేళ సమావేశమై, వచ్చే సంవత్సరానికి రహదారుల కాంగ్రెసు అధ్యక్షుడుగా బొంబాయిరాష్ట్ర పబ్లిక్ వర్క్సు శాఖ చీఫ్ ఇంజనీరు శ్రీ యం జె భిట్‌ను ఎన్నుకొన్నది శ్రీ ఎ జె డిశోజాను తిరిగి గౌరవ కార్యదర్శిగా ఎన్నికయ్యారు ఆంధ్రప్రదేశ్ రహదారుల శాఖ చీఫ్ ఇంజనీరు శ్రీ ఎస్ దురాని వీహార్ పబ్లిక్ వర్క్సు శాఖ చీఫ్ ఇంజనీరు శ్రీ బి ప్రసాద్, శ్రీ ఎల్ ఆర్ పటేల్ (బొంబాయి) ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

దేశంలోని రహదారులను సూచించే చిత్రపటాలను సూతనంగా తయారు చేయించే విషయాన్ని కేంద్రమండలి చర్చించింది నీరు నిలువకుండే ప్రాంతాలలో వంతెనలు నిర్మించే విషయమై కూడా చర్చలు కొనసాగాయి ముఖ్యమైన, కేంద్ర రహదారుల పరిశోధన కేంద్రం డైరెక్టరు శ్రీ ఎస్ ఆర్ మెహరా రమ్య రహదారులను చూచిన తరువాత తమకు కలిగిన భావాలను వివరించారు భారతదేశం నుంచి ఇటీవల రమ్యావిష్కృత శాస్త్రవేత్తలు, ఇంజనీర్ల బృందంలో వీరు ఒకరు.

అభివృద్ధి కార్యక్రమాలు

దేశీయ బాంకులకు డా. బి. సి. రాయ్ విజ్ఞప్తి

కలకత్తా, జనవరి 11: నిల్దర్‌పుర్‌కొని సిరంగా వ్యాపారం పాగిస్తున్న దేశీయబాంకులు దేశాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు ఇతోధికంగా తోడ్పడి ప్రజల అవసరాభిమానాలకు మరింతగా పాత్రం కావాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టరు బి సి రాయ్ నేడు విజ్ఞప్తి చేశారు

ఇక్కడ బాంక్ ఆఫ్ బరోడా వజ్రోత్సవ సందర్భంలో జరిగిన సభలో డాక్టర్ రాయ్ ఇలా చెప్పారు: "ప్రభుత్వం తోడ్పాటుతో ఏర్పడే చిన్న, మధ్యరకం పరిశ్రమలకు బాంకులు ఇతోధికంగా పెట్టుబడి పెట్టవచ్చు

పశ్చాదాదాతులకు లాభాలు అధికంగా పంచే బాంకులు లాభాలను మూటికి ఎనిమిదివంతులు మేరకు తగ్గించి, ఆ విధంగా మిగిలే డబ్బును పరిశ్రమలకు పెట్టుబడి పెట్టడానికి వినియోగించవచ్చు"

మూడవ టెస్ట్

ఆస్ట్రేలియా 3 వికెట్లకు 184

సిడ్నీ, జనవరి 12 ఇక్కడ జరుగుతున్న మూడవ క్రికెట్ టెస్ట్‌లో మూడవ రోజు నేడు ఆటముగిసే సరికి ఆస్ట్రేలియా జట్టు మొదటి ఇన్నింగ్సులో 3 వికెట్లకు 184 పరుగులు చేశారు

ఇంగ్లండు జట్టు మొదటి ఇన్నింగ్సులో 219 పరుగులకు అవుటు అయ్యారు

రాజమండ్రి

స్థానిక ఆదర్శ మహిళా సంస్థ ఆవిర్భావ వార్షికోత్సవము ఈ నెల 6 వ తేదీన శ్రీ బులుసు పాపయ్యశాస్త్రి అధ్యక్షతను జరిగింది శ్రీ దామెర వెంకట్రావు ప్రారంభోపన్యాసము చేశారు శ్రీమతి పి విమలకుమారి వేదిక సమర్పించారు వృద్ధసహాయకురాలు శ్రీమతి బి కె వెంకటరమణమ్మ ఈ పాఠశాలకు శ్రీ పాపయ్యశాస్త్రి, డా॥ ఎ బి నాగేశ్వరరావు చేసిన సహాయాన్ని పఠించారు సర్వశ్రీ ఎ బి నాగేశ్వరరావు, ఆలపాటి సత్యయ్య, సి హెచ్ వరసింహారావులు, కుమారి బి రాజ్యలక్ష్మి మరికొందరు ఉపన్యసించారు వినోద కార్యక్రమముల అనంతరం శ్రీమతి వెంకటరమణమ్మ వందనాలతో సభ ముగిసింది.

రష్యా ఉపప్రధాని సూచన

(1 వ పేజీ తరువాయి)

మిమ్మల్ని గౌరవిస్తాము కాంతి ప్రాతిపదికన, మీరు మేము పోటీపడి పని చేసుకుందాము అందులో ఒకప్పుడు మీరు విజయాన్ని సాధించవచ్చు ఇంకో అప్పుడు మేము ముందుకు పోవచ్చు అప్పుడు మీరు మేము కలుసుకొని, మా ప్రగతిని గురించి పండగ చేసుకుందాము" అన్నారు

సంబరాంజనేయులు

శ్రీ మికోయన్ పథమను బాగా ఆకర్షించారు ఉల్లాసంగా మాట్లాడారు అడిగిన ప్రతి ప్రశ్నకు జవాబు చెప్పారు ఒక్కొక్క సందర్భంలో ఆయన మాటలకు విందుకు వచ్చినవారు సర్వలేక ఇదైపోయినారు ఆయన ఈ శక్తికి అంతా జేజేలు కొట్టారు స్థానిక పత్రికా విలేఖరుల సంఘంలో మాటాడి కూడా ఆయన వారిని అటాగే మెప్పించారు

న్యూయార్కు టైమ్సు పత్రిక కూడా ఆయనలోని ఈ వక్తృత్వ శక్తిని మార్చి ఒక వార్తను ప్రకటించింది రష్యన్ జాయకునితోపాటు పర్యటిస్తున్న ఈ పత్రిక విలేఖరి శ్రీ హారిసన్ సాలిస్‌బరీ ఈ వార్తలను పంపించాడు "మికోయన్ ఏమిచెప్పినా నిర్మొహమాటంగా చెప్పివేస్తాడు మంచి మాటకారి చమత్కారంగా మాట్లాడగలడు ఆ మాట్లాడ్డంకూడా ఒళ్ళను నొప్పించకుండా మాట్లాడే నేర్పు ఆయనకు వుంది అందుచేత ఆయన ఎక్కడికి వెళ్ళినా, జనం ఆయనముందు బాగా ఆకృష్టులౌతున్నారు దీన్నిబట్టి శ్రీ మికోయన్‌కు ఒక సంగతి తెలిసిపోతోంది వాషింగ్టన్‌లో అధికారులు ఒకవరం, వారి ఆలోచన, అభిప్రాయ, అన్నీ లేకుండా దేశంలో జనసంగతి అట్లా కాదు. వ్యాపారస్థులుగూడా ఈ జనములో వాళ్ళే, వాళ్ళ వైఖరి వేరు విరిసి ఈయన బాగా ఆకర్షించారు. ఈరెండు వర్గాలమధ్య వున్న ఈ అంతరం ఆయనకు ఈ పర్యటనలో బాగాధ్యేతకం అవుతోంది."

తెలుగు మహాజన సమాజంలో సంక్రాంతి దినోత్సవం

మద్రాసు, జనవరి 12: బుధవారం సాయంకాలం (జనవరి 14) 5-30 కు తెలుగు మహాజన సమాజం ఆన్ధ్రవ్యాప్తి (రిజిస్టర్ 49, విగ్ స్ట్రీటులోని విజయనగర్ వసంతమండపంలో సంగీత విద్వాంసులు, సుప్రసిద్ధవక్తలు అయిన శ్రీ మద్దూరి జగన్నాథశాస్త్రి "శ్రీ హనుమద్దాసు సంగ్రామం" హరికథా గానం చేస్తారు

ఆకాశవాణి

బుధవారం, జనవరి 14

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7 తెలుగు వార్తలు 7-15 ఎస్ ఎల్ ఎల్ శాస్త్రి: పయోలిన్ 7-45 సంగీత శిక్షణ 8 ఆంగ్ల వార్తలు 8-15 హిందీ వార్తలు 8 30 హిందూస్థానీ సంగీతపాఠం

మ॥ 12 30 రంగవల్లి 1 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుంచి రిలే) 1-30 వాద్యగోష్ఠి 1 50 తెలుగు వార్తలు శ్రీ సంగీత 2-10 ఉపన్యాసం 2-20 బి వరకు 2.30 వాతావరణసూచన ప్రసారసమాప్తి కిసుక్కుబాయ్ రేడియో సంగీత చిత్రం (మద్రాసునుంచి రిలే)

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూ వార్తలు 7 తెలుగు వార్తలు 7-15 హిందీ కార్యక్రమం 7.30 మకర సంక్రాంతి ప్రసంగం (మద్రాసునుంచి రిలే) 7 విరాగి సంగీతం 7 45 శ్రీరంగం (ఉర్దూలో సమాచారం) 8 కథా: వాటిక (విజయవాడనుంచి రిలే) 8.30 ఢిల్లీనుంచి రిలే 8.50 మంగళ సంగీత 9 ఆంగ్ల వార్తలు 9-15 ఉపన్యాసం 9-30 మెనూరు సదాశివరావు కీర్తనలు 10 ఆంధ్రోపన్యాసం మ్యూజిక్ పయోలిన్ 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

హైదరాబాద్ (బి)

(42 02 మీటర్లు)

ఉ॥ 6.30 ఎ వరకు 7 తె వా॥ 7.15 ఎ వరకు 8 ఆం, వా 8-15 హిం వా 8-30 ఎ వరకు

(30 86 మీటర్లు)

మ॥ 12-30 ఎ వరకు 2-10 గాత్ర సంగీతం 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి 3 ఎ వరకు

(60 14 మీటర్లు)

సా॥ 6 ఎ వరకు 6-15 గ్రామ కార్య సంక్రాంతి సంబరాలు 7 తె వా 7-15 గ్రామ కార్య: పురాణ కాలక్షేపం 7-30 ఎ వరకు 9-15 లలిత్ సంగీత్ 9-30 ఎ వరకు 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

విజయవాడ

(357 1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 ప్రసార వివరణలు, 6 40 భక్తి రంజని 7 తె వా 7-15 పయోలిన్ (హైదరాబాదునుంచి రిలే) 7-45 సంగీత శిక్షణ 8 ఆం వా 8-15 హిం వా

మ॥ 12-30 ఎం కమలాదేవి 1 కార్మికుల కార్యక్రమం, 1-30 భజన్ 1-50 తె వా 2 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి 3 కిసుక్కుబాయ్ రేడియో సంగీత చిత్రం (మద్రాసునుంచి రిలే)

సా॥ 5 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7 తె వా 7-15 గ్రామస్థుల కార్యక్రమం: పురాణకాలక్షేపం, 7-30 బి వరకు 7-40 ధీర్ల సంగీతం, 8 కథా వాటిక 8-30 ఢిల్లీనుంచి రిలే 8-50 వాద్య సంగీతం 9 ఆంధ్ర సంగీతం 9 వా 9-15 ఆకాశవాణి వాద్య బృందం 9.50 సంగీత గోష్

మలకవారిపల్లి దోమ్మీ కేసులో 32 మందికి శిక్ష

హత్యాభియోగం కొట్టివేత

(స్వకీయ విలేఖరి)

అనంతపురం జనవరి 10 మలకవారి పల్లిలో 1957 అక్టోబరు 21 న జరిగిన 'దోమ్మీ' 'హత్య లకు సంబంధించిన నాల్గుకేసులలో జిల్లాజడ్జి శ్రీ జె వాహ్రే నిన్న తీర్పుచెప్పారు దోమ్మీచేసి తీవ్రగాయలు కలిగించిన వేరానికి శ్రీ వెంకటరంగారెడ్డి ప్రభృతులు 32 మందికి తలారెండేండ్లుకఠిన కారాగారశిక్ష విధించారు

దోమ్మీలో నలుగురి మృతికి సంబంధించిన హత్యాలోపణ సందర్భంలో సాక్ష్యం సమ్మదగినదిగా లేదని శ్రీ కేసును కొట్టివేశారు మొత్తం 67 మంది నిందితులలో మిగతా 35 మందినీ నిర్దోషులని విడిచిపెట్టారు ఇది ఒక కేసు

మరి రెండుకేసులలో సాక్ష్యం తృప్తికరంగా లేదనే అభిప్రాయంతో అందరూ నిర్దోషులని తీర్పుచెప్పారు.

నాల్గవ కేసులో అదినిందితులు తమపై పోలీసులు పెట్టిన కేసుకు ప్రతిగా మాత్రమే రెండవ పక్షంపై పెటినదిగా ఎంచి అందులో నిందితులందరినీ కూడా నిర్దోషులని విడిచిపెట్టారు.

ఈ ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ఈకేసు వివరాలు: శ్రీ వెంకటరంగారెడ్డి సోదరులకు ఎక్కువ భూవసతి వుంది వారికీ, వారిభూములను సాగుచేసే వారికీ కలతను పంచుకునే విషయంలో మనస్పర్థలు కలిగాయి. ఒకరిపై ఒకరు జాబితా కేసులు పెట్టుకొంటూ వచ్చారు.

1957 అక్టోబరు 21-న రెడ్డి పార్టీకి చెందిన శ్రీ చిన్న రంగారెడ్డి రెండు వందల మందితో మలకవారి పల్లిలోని రైతుల ఇండ్లలోని ధ్యాన్యంతీసుకుపోయే ఉద్దేశంతో వారి ఇండ్లమీద పడాడు రైతులు ప్రతిఘటించటంతో ఆరోజు అస్తమానమూ కొట్లాటలు జరిగాయి పలువురు చనిపోయారు. చాలామందికి తీవ్రమైన గాయాలు అయాయి ధాన్యం దోపిడీ అయింది. ఆస్తిపాస్తులకు నష్టం కూడా కలిగింది.

సెషన్స్‌కోర్టులో ఈ కేసుల విచారణ 8 రోజులు జరిగింది మొత్తం 120 మంది నిందితులనూ, 85 మంది సాక్షులనూ విచారించారు

'ఇంగ్లీషే అధికార భాషగా ఉండాలి'

బెంగుళూరు సభ విజ్ఞప్తి

బెంగుళూరు, జనవరి 11: భారతదేశ అధికారభాషగా ఇంగ్లీషే ఉండాలని ఇవాళ ఇక్కడ జరిగిన సభలో వక్తలు తమ అభిప్రాయం వెల్లడించారు. 'అఖిల భారతీ అధికారభాషా-మైసూరు రాష్ట్ర సభ' అని దీనిని ఏర్పాటుచేసిన వారు పేర్కొన్నారు సభకు కోదండరావు ప్రారంభించారు "దేశం అంతా ఎప్పుడూ సమైక్యంగానే ఉండాలి; విభజన పనికిరాదు. కనుక అధికారభాషగా ఇంగ్లీషే ఎప్పుడూ వుండాలి హిందీ పనికిరాదు" అని ఆయనన్నారు

కూడూరు ప్రజలలో అధికసంఖ్యాకుల శ్రేయస్సుకు అనుగుణంగా ఇంగ్లీషే అధికారభాషగా ఉండాలని మైసూరు మాజీ ప్రధానన్యాయమూర్తులలో ఒకరయిన శ్రీ వి మేడప్ప సభకు అధ్యక్షతవహించారు.

శ్రీ సి రాజగోపాలాచారి పంపిన సందేశంలో ఇట్లా ఉన్నది "ఈ సమస్యను గురించి నేను ఆలోచించినకొద్దీ అన్నివిధాలా జాతి ఐక్యతను పరిరక్షించడానికి ఇంగ్లీషుభాష అవసరం అన్న నమ్మకం నాకు ఇంకా ఇంకా ఎక్కువ అవుతోంది. మనకు ఐక్యతను సంతరించిన దాన్ని, మనకు బాధాకలించకుండా హృదయాలలోంచి తీసివేయడం సాధ్యంకాదు. భారతదేశ ఐక్యతకు కేంద్రంలోనూ, రాష్ట్రాలమధ్య అధికార భాషగా ఇంగ్లీషు ఉండడం అత్యవసరం. మనభాష అంటే మనకు గౌరవం, ప్రేమ సహజం అంతమాత్రమున రాజకీయాలలోనూ, దైనందిన జీవితంలోనూ, పారిశ్రామిక వైజ్ఞానికాభ్యున్నతి సాధనకూ ఒక సాధనంగా ఇంగ్లీషుభాషను వాడుకోడం స్వప్రయోజనాతం కాజాలదు; ఇటువంటి అవసరాలకు వినియోగపడగలిగిన భాష ఇంగ్లీషు మాత్రమే; దానికిబదులు ఇంకొకభాషను ప్రతిగా చూపించడం అనేది మన అసమగ్ర ఆలోచనలకూ, హేతువాదానికీ లక్షణం అవుతుంది."

ఫలానా తేదీవరకూ అనే నిర్ణయమేమీ లేకుండా ఇంగ్లీషుభాషనే అధికారభాషగా ఉంచాలంటూ డాక్టరు ఎమ్ విశ్వేశ్వరయ్య ఒక సందేశం పంపించారు

తూర్పు జర్మనీకి ఇరాక్ గుర్తింపు!

కాశీంగ్రోటివోల్‌సవిమిష్టి ప్రకటన

బాగ్దాద్, జనవరి 11. తూర్పు జర్మనీతో త్వరలోనే ఇరాక్ రాజకీయ సంబంధాలు ఏర్పాటు చేసుకోవచ్చునన్న సూచనతో ఇరాక్ ప్రధాని బి. బ్రిగేడియర్ కాశీం, తూర్పు జర్మని ప్రధానమంత్రి హెర్ ఆటో గ్రోటివోల్ నేడు ఒక సమిష్టి ప్రకటన చేశారు

ఈ రెండు దేశాల మధ్య రాజకీయ సంబంధాలు నెలకొన్న పక్షంలో, ప్రపంచశాంతికిఅది దోహదం కాగలదని, ఈ రెండుదేశాల మధ్యస్నేహసంబంధాలు అధికం కాగలవని కూడా వారు ఈ ప్రకటనలో విశదం చేశారు

శ్రీ గ్రోటివోల్ బాగ్దాద్‌లో వున్న సమయంలో, ఈ ఇద్దరు ప్రధానులు అంతర్జాతీయ సమస్యలను గూర్చి చర్చించారు ఈ సమస్యలను తమ భావాలు ఒకవిధంగా వున్నాయని, ఈ సమస్యలను శాంతియుతంగా పరిష్కారం చేసుకోవాలని తాము ఇద్దరం భావిస్తున్నామని, ఈ ప్రకటనలో వీరు పేర్కొన్నారు.

సమైక్య అరబ్ రిపబ్లిక్ బ్రిటన్‌ల సంబంధాలు

కెయిరో, జనవరి 11: బ్రిటన్-ఈజిప్టుల మధ్య ద్రవ్యపు తగాదా

మాల్టాకు సంపూర్ణ స్వాతంత్ర్యం

వాలెట్టా సభలో తీర్మానం

వాలెట్టా, జనవరి 11: మాల్టాకు కామన్ వెల్త్‌లో స్వతంత్రం ఇవ్వాలని కోరుతూ దక్షిణ పక్షీయులయిన జాతీయవాదులు తెచ్చిన తీర్మానాన్ని ఇక్కడ ఒక సభవారు తిరస్కరించి, తాము సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని కోరుతున్నామని, ఈదక్షిణపక్ష జాయకులకు స్పష్టంగా తెలియజేశారు.

మాల్టాలో రాజ్యాంగ ధర్మాన్ని రద్దుచేసి, గవర్నరు నియంతృత్వాన్ని నెలకొల్పివందుకు అసమ్మతి తెలియజేయడంకోసం వీరు ఈసభను ఏర్పాటు చేశారు. సభ ముగుస్తూ వుండగా దక్షిణపక్షం జాయకుడు డాక్టర్ బోర్ అలివర్ ఒక తీర్మానాన్ని పైకితీసి చదవడం మొదలు పెటారు. తీర్మానంలోని మొదటిభాగాలలో జనం పేచీ పెట్టకోలేదు. అవి అన్నీ బాగానే వున్నాయి. కాని "కామన్‌వెల్త్‌లో స్వాతంత్ర్యం" అనే మాటలు వచ్చేసరికి తీర్మానాన్ని త్రోసి పారవేశారు

రక్షణ మంత్రి చేతికర్ర పోయింది

అధియంకరనగర్, జనవరి 11 ఇవాళ్ల రాత్రి ఇక్కడ జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనం సందర్భంలో సంభవించిన తొక్కిడిలో కర్నాటక మంత్రి శ్రీ కృష్ణమీనన్ చేతికర్ర పోయింది.

ప్రదర్శనం పూర్తి అయిన తరువాత ఆ చేతికర్ర దొరికిన వారు దానిని రక్షణశాఖ మంత్రికి అందజేయవలసిందిగా దూరవాణి యంత్రంలో నిర్వాహకులు విజ్ఞప్తిచేశారు. రంగస్థలానికి యాభై అడుగుల దూరంలో ప్రముఖ జాయకుల బసలో శ్రీ కృష్ణమీనన్ కూర్చున్నారు.

రెండుతలల పిల్లవాడు

కోరాపుట్, జనవరి 17: ఇక్కడి ప్రభుత్వ మహిళల ఆసుపత్రిలో రెండుతలల పిల్లవాడు నిన్నరాత్రి పుట్టాడు పిల్లవాడు సుఖంగానే ఉన్నాడని డాక్టర్లు చెప్పారు.

గవర్నర్ అంటే..?

ఖమ్మంమెట్టు, జనవరి 9: "గవర్నరంటే ఎవరు? ఆయన ఎందునిమిత్తం వచ్చారు?" అన్న ప్రశ్నకి ప్రత్యుత్తరం రాబట్టడానికి ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ నిన్న "వైరా"లో జరిగిన సభలో దాదాపు పదినిమిషాలు నిరీక్షించారు.

ఈ ప్రశ్నకి ప్రత్యుత్తరం చెప్పడానికి వెంటనే చాలమంది చదువుకున్నవారూ, తెల్లని వస్త్రాలు ధరించినవారూ ప్రయత్నించారు కాని గవర్నర్ అభిమతం వేరే వుండడంతో వారి సమాధానం చిన్నదల్పుకోలేదు ఇంకెవరన్నా చెప్పగలరేమోనని నిరీక్షించారు సభ నిశ్శబ్దమైంది ఎంతకూ సమాధానం రావడం లేదు

ఇంతలో సభా మధ్యలోంచి మూసివగడం, తిలకుడ, జనసంతో వున్న పల్లెటూరి వ్యవసాయ జీవి ఒకరు లేదురుగా లేచి నిలబడగానే గవర్నర్ వంతో వంతో, తమ ప్రశ్నకు సమాధానం చెప్పడానికి అతనికి అనుమతినిస్తున్నానన్నారు

'గవర్నరంటే తమ యోగక్షేమాలకి అన్నివిధాలా బాధ్యత వహించి పూచీపడిన పెద్ద అధికార్య వ్యక్తి అనీ, తమబోటి ప్రజల కష్టసుఖాలు స్వయంగా విచారించడానికి వచ్చారని అనుకుంటున్నామనీ, ఇంతకన్నా తప్పకమీ తెలియదనీ' ఆ వ్యక్తి సమాధానం పూర్తాయింది.

గవర్నర్ తమ పంతృప్తి వెల్లడించి, అనంతరం ప్రసంగాన్ని ప్రారంభించాయ. (స్వ వి)

కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక కార్యక్రమం

శ్రీమతి ఇందిరాగాంధి అధికార అభ్యర్థి అయ్యే అవకాశం

అధియంకర్ నగర్, జనవరి 11 అఖిలభారత కాంగ్రెసు అధ్యక్ష పదవికి శ్రీ యు. ఎన్. ఢేబర్‌కు బదులు ఎవరిని ఎన్నుకోవాలనే విషయమై కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ ప్రధాని శ్రీ నెహ్రూ, పండితపంత్, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తదితర కాంగ్రెసు అగ్రనాయకులు నెటి రాత్రి ఇష్టాగోష్ఠిలో సమాలోచనలు జరిపారట.

ఈ సమాలోచనలలో రెండుమూడు పేర్లను పరిశీలించిన తరువాత. ఈపదవిని స్వీకరించవలసినదిగా శ్రీమతి ఇందిరా గాంధీని కోరవలెననే వాయకులలో ఎక్కువమంది అభిప్రాయ పడినట్టు గట్టిగా తెలిసింది ఈ ప్రతిపాదనయే ఖరారు అయితే కాంగ్రెసు అధ్యక్ష పదవికి శ్రీమతి ఇందిరాగాంధీ పేరును ప్రజల్ కాంగ్రెసు సంఘాల జాయకులలో చాలామంది ప్రతిపాదించవచ్చారట

కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నికకార్యక్రమం వివరాలివి:

1-2-59 అభ్యర్థిత్వ పత్రాలు.

2-2-59 అభ్యర్థిత్వపత్రాల పరిశీలన

8-2-59 అభ్యర్థుల పేర్ల ప్రకటన

10-2-59 అభ్యర్థిత్వ పత్రాల ఉపసంహరణ

11-2-59 ఖరారు అభ్యర్థుల పేర ప్రకటన.

22-2-59 అవసరమైతే వోటింగ్.

1-3-59 వోట్ల లెక్కింపు ఫలితం ప్రకటన.

కాంగ్రెసు అధ్యక్షపదవికి ఎన్నికోద్యోగిగా అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ నియమితులైనారు.

పూర్తిగా తీసుకోగానే-అంటే ఒప్పందంమీద సంతకాలు జరగ్గానే-బ్రిటన్, సంయుక్త అరబ్ రిపబ్లిక్ లమధ్య వర్తక సంబంధాలు అధికారికంగా ఏర్పడగలవని తెలియవస్తోంది

పోతే ఈ తగాదానుగురించి పరిష్కారంకుదిరి, మసాయిదా ఒప్పందం గూడా తయారైనట్లు తెలుస్తోంది ఇప్పుడు వివరాలనుగురించి సంతిపాలా నడుస్తున్నాయి

ఒంగోలు, చినగంజాం మధ్య రు 7 లక్షలతో కంకరరోడ్డు

రాష్ట్రప్రభుత్వం మంజూరు

ఒంగోలు, జనవరి 10: ఈ పట్టణానికి చినగంజాంకు మధ్య కంకరరోడ్డు నిర్మించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రు 7 లక్షలు కేటాయించింది. దీని నిర్మాణం పూర్తిఅయిన తరువాత, ఒంగోలునుంచి సుంటూరుకు సరాసరి రోడ్డు పదుపాయం ఏర్పడుతుంది.

అమ్మనబ్రోలునుంచి నాగులుప్పలపాడు, బి నిడమానూరు గ్రామాల మీదుగా తిమ్మలపాలానికి రోడ్డు వేసేందుకు రు 1 లక్ష 50 వేలు, ఈతిమక్కలమంచి సూరారెడ్డిపాలానికి రోడ్డు వేసేందుకు రు 75 వేలు ప్రభుత్వం మంజూరుచేసింది

పై రోడ్డు చాలా ముఖ్యమైనవనీ, వాటి నిర్మాణంవల్ల చక్కని పదుపాయాలు ఏర్పడగలవనీ పార్లమెంటు సభ్యుడు శ్రీ ఆర్ వారపరెడ్డి అన్నారు తాలూకాలో అవసరమైన ఇతర రోడ్డుకూడా త్వరలోనే ఏర్పడగలవని ఆయన తెల్పారు. (స్వ. వి.)

'ప్రతిచీ ప్రభుత్వ బాధ్యతే అని భావించరాదు'

ప్రజాస్వామ్యంలో ప్రజలకర్తవ్యం గురించి గవర్నర్ సచార్ ఉద్బోధ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

ఖమ్మంమెట్టు, జనవరి 9 "ప్రజలు ప్రజాస్వామ్య పరిపాలనను గురించీ, ప్రజాస్వామ్య పద్ధతిని గురించీ చక్కగా అర్థం చేసుకుని, తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించేనే దేశం సుభిక్షమవుతుంది తెలుసుకోకుండా, బాధ్యతలకి దూరంగా వుండి ప్రవర్తిస్తే సంక్షేమం, అభ్యుదయం, అభివృద్ధి ఆశించి జరగడం అసంభవం ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ మంటే ప్రజలే కాని వేరుకాదు" అని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ భీమసేన సచారీ నిన్న పాయంత్రం యిక్కడ ఒక జహీరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

సుమారు మూడు వేల మంది ప్రజలు సభకు హాజరైనారు జిల్లా కలెక్టర్ శ్రీ సి వి జేమ్సు, జిల్లా ప్రణాళిక అధికారి శ్రీ ఎస్. సుబ్బారాయుడు, పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ గెల్లా శేషయ్యరావు, శ్రీమతి లలితా సచార్ సభా వేదిక పైన వున్నారు స్థలం అంతా రంగు రంగులతో రణాలూ, విద్యుద్దీపాలతో అలంకరించ బడింది.

వేలాది ప్రజలను స్వయంగా కలుసుకుని, వారి యోగక్షేమాలు విచారించి, నివిగతులు సమగ్రంగా పరిశీలించడమే తమ పర్యటన ముఖ్యోద్దేశ్యమని గవర్నరు అన్నారు "ప్రజలకూ ప్రభుత్వానికి నిత్య సన్నిహిత సంబంధం వుండడం అత్యవసరం ప్రభుత్వానికి ప్రజలకు భేదంలేదు ప్రభుత్వమూ ప్రజలూ వేరు వేరనే భావానికి యీ నాడు తావులేదు. మనం పరాయ ప్రభుత్వపాలనలో వున్నప్పుడు అలా వేరు వేరన్న భావం వుండేది. కాని యీ నాడు అలాకాదు తామే పరిపాలకులమనీ, తమదే సర్వాధికారమనీ ప్రజలు గుర్తించాలి. ప్రజల నిర్ణయాన్ని అనుసరించి ప్రభుత్వం యేర్పడుతున్నదని చెప్పవలసిన అవసరం లేదు. ప్రభుత్వాన్ని తమ యిష్టం వచ్చినట్లు మార్చుకునే అధికారం ప్రజలకున్నది ఒక ప్రభుత్వం మారి మరో ప్రభుత్వం రావాలంటే, అది ప్రజాభిప్రాయం ప్రకారమే వస్తుంది. యే ప్రభుత్వమైనా ప్రజలదే అవుతుంది మీరు ఈ వ్యవస్థనిర్మాతలు మీ ప్రతినిధులే పరిపాలకులు. ఈ విషయం ఇంతేతేటతెల్లంగా వున్నప్పటికీ కొందరు అసలు గిన్నిగురించి ఆలోచించుకోవడంగానీ అర్థం చేసుకోవడంగానీ జరగడం లేదని పిస్తోంది. ప్రజాస్వామిక వ్యవస్థకి సంబంధించిన ఎవరాలు అర్థంచేసుకొని అనుగుణమైన బాధ్యతలతో వ్యవహరించినపక్షంలో ప్రజాస్వామ్య ఆశయమే బహిర్గతమవుతుంది అప్పుడు మన సంక్షేమం, అభ్యుదయం, అభివృద్ధి అనేవి అసంభవాలవుతాయి ఏ వ్యక్తి హారంతోనూ మనకు సంబంధంలేదనీ అంతా ప్రభుత్వం బాధ్యతేననీ భావించడం పొరపాటు. ఇదే నేను మీకు చెప్పదల్చుకున్నాను'.

"సువిశాలమైన యీ భారతదేశంలో గలనదినదులూ, పర్వతాలూ నిధినిక్షేపాలూ అన్నిటికీ సర్వం గూడా కారులు ప్రజలే ఈ సంపదలు పౌరులందరివిని వీటిని ఉపయోగించుకుని అభివృద్ధి సంపేందుకు అవసరమైన నిబంధనలూ, శాసనాలూ చేసుకునే అధికారం ప్రజలకి వుంది జాతి సంస్కృతి, సాంప్రదాయం, ధర్మం నీతి, సంపద, అన్నిటికీ ప్రజలే అధికారులు యీ అన్నిటి పరిరక్షణ బాధ్యత కూడా ప్రజలదే ఎవరి వస్తువుల రక్షణ బాధ్యత వారిదికదా? యీ విషయాన్ని తమ బాధ్యతనీ అంతా గుర్తించి, పంచుకుని దురభిమానాలు వీడి, అహోరాత్రాలూ శ్రమించి, మన సంపదను ద్విగుణీకృతం చేసుకోవడానికి తీవ్రంగా యత్నించాలి

అవకాశాలు

"మన అవసరాలూ, కోరికలూ నెరవేర్చుకోడానికి మనం ప్రజాస్వామ్య పద్ధతిని అవలంబించాం అన్న విషయం అందరికన్నా ముఖ్యంగా యువకులూ, యువతులూ గమనించాలి అతిసాధారణ వ్యక్తి కూడా భారత దేశాధ్యక్షుడు కావడానికి మన ప్రజాస్వామ్యం అవకాశం ప్రసాదించింది ఇది మహత్తర విషయం. ప్రతివారికీ మంత్రి కాగల అవకాశంవుంది. నేడు అధికారంలో వున్న వ్యక్తి ప్రజలకిష్టంలేని పక్షంలో రేపు సాధారణ పౌరుడు కావచ్చు నేటి సాధారణ పౌరుడెవరైనా రేపు మంత్రికావచ్చు ఈ విశిష్టత మనమీద యీ వ్యవస్థ రక్షణబాధ్యతని వుంచింది యీ వ్యవస్థను రక్షించుకుంటేనే ఈ విశిష్టత నిలబడివుంటుంది.

"రెండు విషయాలున్నాయి. ఎవరికి సాధ్యమైనపని వారు చేసుకుని జీవించడం ఒకటి, సాధ్యంకాని పనులు సామూహికంగా జరుపుకోవడం మరొకటి మనయిలూ, మనవాకిలి నిర్వహణ, ఆరోగ్య విషయం, ఆకలి, ఆహారంలో, జాగ్రత్తగా వ్యవహరించాలి ఆరోగ్యవంతుడు అధికంగా ఆర్జిస్తాడు విజ్ఞానం కలిగి వుంటాడు విద్యగలవారూ, అన్నపానులూ, ఆరోగ్యవంతులూ బాగా మనం చేశంలో యొందరున్నారంటారు? అంతా అలా కాగలిగితే దేశాభివృద్ధి యేర్పడుతుంది.. ఎవరి పనివారు చేసుకోవాలని ప్రకృతి బోధిస్తోంది సాధ్యం కాని వాటిని అంతా కలిసి చేసుకోవాలని చెబుతుంది ఒక వ్యక్తి తనయింటి పొయ్యిలో నిప్పు నిలిగించుకోగలడు. కాని, మహా విద్యుత్తును సృష్టించుకోలేడు తనయింట్లో బావిని త్రవ్వుకోగలడు కాని, బ్రహ్మాండమైన ఆనకట్టలు నిర్మించలేడు కాబట్టే, యిలాంటి పెద్దపనులు నిర్వహించడానికి, అంతా కలిసి ఒక వ్యవస్థని నిర్మించుకోవలసిన అవసరం యేర్పడుతోంది యీ వ్యవస్థనే మనం 'ప్రభుత్వం' అంటాం నిత్యజీవితంలో అత్యావసరమై, ఏకాకులుగా సాధించుకోలేని ప్రతి అంశాన్నీ ప్రభుత్వం సాధించి పెడుతుంది దీన్ని ప్రజలే నియమించుకుంటారు ఉదాహరణకు, యిప్పుడు సుమారు యేడు లక్షల రూపాయల వ్యయంతో యిక్కడి కలెక్టరు కార్యాలయం నిర్మించబడుతోంది. యిప్పుడే పునాదిరాయి వేశాను యీ డబ్బునియే ఒక్క వ్యక్తిగానీ, కలెక్టరుగానీ, తన జేబునుంచి భరించగలడా? భరించలేడు కాబటి అంతా తలకొంచెం యివ్వాలి అదేడబ్బుని ప్రభుత్వం ఉపయోగిస్తుంది ప్రజలనుంచి వసూలయే శిస్తులూ, పన్నులూ, విరాళాలూ అన్నీ ప్రజల నిమిత్తమే తిరిగి వ్యయం అవుతాయి. ప్రజలు డబ్బు యెంతయిస్తే ప్రభుత్వం అంతపని జరిపిస్తుంది. డబ్బు లేనప్పుడు కోరికలు పెరపేరడం కష్టం ప్రభుత్వం కోరికలని తీర్చలేదని విమర్శించడం, తిట్టడం మంచిదికాదు ప్రభుత్వంతో మీరు సహకారం పెరపాలి లేనప్పుడు ఏంచేయాలో కూడా మీరే చెప్పండి అలానే జరుగుతోంది

ప్రజాస్వామ్యంలో కీటుకులు

మీరు పట్టణంలో ఫలానాచోట తారురోడ్డు కావాలని కోరితే, పురపాలక సంఘంవారు డబ్బు లేదంటారు అలాగే యిప్పుడు పురపాలక సంఘాధ్యక్షుడు ధనసహాయం కావాలని ప్రభుత్వాన్ని కోరారు వారికోరికకి క్షేత్రమించినదైనప్పుడు అది అంగీకరించబడదు ఈ విషయాన్ని బాగా శ్రద్ధగా గమనించాలి అనంతమైన మన కోరికలు కార్యరూపం తాల్పడానికి పుష్కలంగా ధనం వుండాలి అంత ధనం మనకు యిప్పుడు లేదు. అందుకే చేయవలసిన పనుల జాబితా సిద్ధం చేసుకోవాలి ముందువెనుకలు నిర్ణయించుకోవాలి ముఖ్యమైనవి ముందు చేసుకోవాలి ప్రభుత్వం చేయవలసిందంతా సంతోషంగానూ, తప్పనిసరిగానూ చేసితీరుతుంది తప్పనిసరి అంటే యేమిటంటారేమో? మన రాజ్యాంగం ప్రకారం పార్లమెంటు శాసనసభల పక్షిత్వాలకు ఐదు సంవత్సరాలు మాత్రమే పరిమితి కాబట్టి, తరవాతైనా వారు మీ దగ్గరకి రావాలి కాబట్టి, సంతోషంగా కాకపోయినా నిర్బంధరగానైనా చేసితీరాలి. యిది ప్రజాస్వామ్యంలోవిశిష్టమైనఒకకీటుకు అధికారంలో యెవరున్నా ప్రజావసరాలు నెరవేర్చి తీరవలసిందే.

"ఈ జిల్లాలో బొగ్గునలువున్నాయి దేశావసరం దృష్ట్యా, యిక్కడఉత్పత్తి అధికం చేయవలసి వుంది కాని ధనం లేదు ఎంచేస్తాంలే! నాలుగుకోట్ల రూపాయలు అప్పుపుచ్చుకున్నాం నాగార్జునసాగరం యీ జిల్లాకికూడా లాభం చేకూరుస్తుంది. యీ ద్వితీయ ప్రణాళికలో యిలాంటి పెద్ద పనులన్నింటికీ నూటడెబ్బైఅయిదు కోట్లు వ్యయం చేయాలని నిర్ణయించుకున్నాం. ప్రభుత్వదృష్టి ఒక్క ఖమ్మంజిల్లావరకే పరిమితంకాదు ఇలాంటివి ఇంకా పందొమ్మిది జిల్లాలున్నాయి అందుకే ధనాన్నిబట్టి పనులుంటాయి కాదూ, బొంగరం రెండూ వుంటేనే ఆటసాగుతుంది ప్రణాళికతో పాటు డబ్బుకూడా వుంటేనే పనులు జరుగుతాయి ద్వితీయ ప్రణాళిక అమలుజరుగుతోంది. తృతీయ ప్రణాళికని గురించి యిప్పటినుంచే ఆలోచిస్తున్నాం. ప్రజలు, పాధ్యమైనంతవరకు తమ అవసరాలనూ, కోరికలనూ పరిమితి పరుచుకొని, తమ ఆర్థిక శక్తికి అనుకూలమైన విధంగా వ్యవహరించాలని విజ్ఞప్తిచేస్తున్నాను అది చేయాలి, ఇది చేయాలి అని అసంఖ్యాకంగా విజ్ఞప్తులందిస్తే ఎలా చెప్పండి? మనకోరికలన్నీ ఒక్కసారి తీరటంలేదని చిన్నబుచ్చుకోవడం, భయపడడం జరగరాదు. అలా కోరడం హర్షణీయం కాదు

త్వరపడి లాభంలేదు

"మనం చాలా వీడవాళ్లం మనదేశం వీడదేశం త్వరపడితే పనులు సాగవు. గారడీలోలాగా ఒక్కరోజులో దేశం అభివృద్ధి కాదు. చిన్నచిన్న పనులను ప్రజలే నిర్వహించుకోవాలి తన ఆదాయాన్ని అధికం చేసుకోవడానికి ప్రతి వ్యక్తీ ప్రయత్నించాలి ప్రతివారూ బాగుపడితే దేశం బాగుపడినట్టే. చిన్న పెద్ద, స్త్రీ పురుష విభేదాలు లేకుండా దేశంలో యొందరున్నారంటారు? అంతా అలా కాగలిగితే దేశాభివృద్ధి యేర్పడుతుంది.. ఎవరి పనివారు చేసుకోవాలని ప్రకృతి బోధిస్తోంది సాధ్యం కాని వాటిని అంతా కలిసి చేసుకోవాలని చెబుతుంది ఒక వ్యక్తి తనయింటి పొయ్యిలో నిప్పు నిలిగించుకోగలడు. కాని, మహా విద్యుత్తును సృష్టించుకోలేడు తనయింట్లో బావిని త్రవ్వుకోగలడు కాని, బ్రహ్మాండమైన ఆనకట్టలు నిర్మించలేడు కాబట్టే, యిలాంటి పెద్దపనులు నిర్వహించడానికి, అంతా కలిసి ఒక వ్యవస్థని నిర్మించుకోవలసిన అవసరం యేర్పడుతోంది యీ వ్యవస్థనే మనం 'ప్రభుత్వం' అంటాం నిత్యజీవితంలో అత్యావసరమై, ఏకాకులుగా సాధించుకోలేని ప్రతి అంశాన్నీ ప్రభుత్వం సాధించి పెడుతుంది దీన్ని ప్రజలే నియమించుకుంటారు ఉదాహరణకు, యిప్పుడు సుమారు యేడు లక్షల రూపాయల వ్యయంతో యిక్కడి కలెక్టరు కార్యాలయం నిర్మించబడుతోంది. యిప్పుడే పునాదిరాయి వేశాను యీ డబ్బునియే ఒక్క వ్యక్తిగానీ, కలెక్టరుగానీ, తన జేబునుంచి భరించగలడా? భరించలేడు కాబటి అంతా తలకొంచెం యివ్వాలి అదేడబ్బుని ప్రభుత్వం ఉపయోగిస్తుంది ప్రజలనుంచి వసూలయే శిస్తులూ, పన్నులూ, విరాళాలూ అన్నీ ప్రజల నిమిత్తమే తిరిగి వ్యయం అవుతాయి. ప్రజలు డబ్బు యెంతయిస్తే ప్రభుత్వం అంతపని జరిపిస్తుంది. డబ్బు లేనప్పుడు కోరికలు పెరపేరడం కష్టం ప్రభుత్వం కోరికలని తీర్చలేదని విమర్శించడం, తిట్టడం మంచిదికాదు ప్రభుత్వంతో మీరు సహకారం పెరపాలి లేనప్పుడు ఏంచేయాలో కూడా మీరే చెప్పండి అలానే జరుగుతోంది

ప్రజాస్వామ్యంలో కీటుకులు

మీరు పట్టణంలో ఫలానాచోట తారురోడ్డు కావాలని కోరితే, పురపాలక సంఘంవారు డబ్బు లేదంటారు అలాగే యిప్పుడు పురపాలక సంఘాధ్యక్షుడు ధనసహాయం కావాలని ప్రభుత్వాన్ని కోరారు వారికోరికకి క్షేత్రమించినదైనప్పుడు అది అంగీకరించబడదు ఈ విషయాన్ని బాగా శ్రద్ధగా గమనించాలి అనంతమైన మన కోరికలు కార్యరూపం తాల్పడానికి పుష్కలంగా ధనం వుండాలి అంత ధనం మనకు యిప్పుడు లేదు. అందుకే చేయవలసిన పనుల జాబితా సిద్ధం చేసుకోవాలి ముందువెనుకలు నిర్ణయించుకోవాలి ముఖ్యమైనవి ముందు చేసుకోవాలి ప్రభుత్వం చేయవలసిందంతా సంతోషంగానూ, తప్పనిసరిగానూ చేసితీరుతుంది తప్పనిసరి అంటే యేమిటంటారేమో? మన రాజ్యాంగం ప్రకారం పార్లమెంటు శాసనసభల పక్షిత్వాలకు ఐదు సంవత్సరాలు మాత్రమే పరిమితి కాబట్టి, తరవాతైనా వారు మీ దగ్గరకి రావాలి కాబట్టి, సంతోషంగా కాకపోయినా నిర్బంధరగానైనా చేసితీరాలి. యిది ప్రజాస్వామ్యంలోవిశిష్టమైనఒకకీటుకు అధికారంలో యెవరున్నా ప్రజావసరాలు నెరవేర్చి తీరవలసిందే.

"ఈ జిల్లాలో బొగ్గునలువున్నాయి దేశావసరం దృష్ట్యా, యిక్కడఉత్పత్తి అధికం చేయవలసి వుంది కాని ధనం లేదు ఎంచేస్తాంలే! నాలుగుకోట్ల రూపాయలు అప్పుపుచ్చుకున్నాం నాగార్జునసాగరం యీ జిల్లాకికూడా లాభం చేకూరుస్తుంది. యీ ద్వితీయ ప్రణాళికలో యిలాంటి పెద్ద పనులన్నింటికీ నూటడెబ్బైఅయిదు కోట్లు వ్యయం చేయాలని నిర్ణయించుకున్నాం. ప్రభుత్వదృష్టి ఒక్క ఖమ్మంజిల్లావరకే పరిమితంకాదు ఇలాంటివి ఇంకా పందొమ్మిది జిల్లాలున్నాయి అందుకే ధనాన్నిబట్టి పనులుంటాయి కాదూ, బొంగరం రెండూ వుంటేనే ఆటసాగుతుంది ప్రణాళికతో పాటు డబ్బుకూడా వుంటేనే పనులు జరుగుతాయి ద్వితీయ ప్రణాళిక అమలుజరుగుతోంది. తృతీయ ప్రణాళికని గురించి యిప్పటినుంచే ఆలోచిస్తున్నాం. ప్రజలు, పాధ్యమైనంతవరకు తమ అవసరాలనూ, కోరికలనూ పరిమితి పరుచుకొని, తమ ఆర్థిక శక్తికి అనుకూలమైన విధంగా వ్యవహరించాలని విజ్ఞప్తిచేస్తున్నాను అది చేయాలి, ఇది చేయాలి అని అసంఖ్యాకంగా విజ్ఞప్తులందిస్తే ఎలా చెప్పండి? మనకోరికలన్నీ ఒక్కసారి తీరటంలేదని చిన్నబుచ్చుకోవడం, భయపడడం జరగరాదు. అలా కోరడం హర్షణీయం కాదు

త్వరపడి లాభంలేదు

"మనం చాలా వీడవాళ్లం మనదేశం వీడదేశం త్వరపడితే పనులు సాగవు. గారడీలోలాగా ఒక్కరోజులో దేశం అభివృద్ధి కాదు. చిన్నచిన్న పనులను ప్రజలే నిర్వహించుకోవాలి తన ఆదాయాన్ని అధికం చేసుకోవడానికి ప్రతి వ్యక్తీ ప్రయత్నించాలి ప్రతివారూ బాగుపడితే దేశం బాగుపడినట్టే. చిన్న పెద్ద, స్త్రీ పురుష విభేదాలు లేకుండా

కాంగ్రెసు సభలలో ప్రజాళిక ప్రదర్శన

శ్రీ నెహ్రూ సందర్శన

అధియంకర్ నగర్, జనవరి 11:— ఇక్కడి పంచవర్ష ప్రణాళిక ప్రదర్శనను ప్రధాని శ్రీ నెహ్రూ ఇవాళ్ల చూచారు బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ బి. చవన్ పంటర, బొంబాయి పంజాబ్ రాష్ట్రాల ప్రభుత్వాలూ

గంటల పంచాంగం

విలంబనామ సం॥ పుష్య శు॥ చతుర్థి 1959 సం॥ జనవరి 13 మంగళవారం
సూ॥ ఉదయం 8-14 తిథిః సం 14-11
నక్షత్రం 21-4 ల 22-47 కు.
సూ॥ పంచమి జనవరి 14 బుధవారం
చం॥ పంచమి 9-38 తు॥ రా॥ 16-1
నక్షత్రం రా॥ 2-56 ల 4-22 కు.

ఆంధ్రపత్రిక

ఒకటే యని యొకరించిక
పరపర యుపనిషదు నవ మనమందున కగు దా
రి నంతకు నవి నీయకునికి
పరాయణము పరమదర పథములు చెల్లన్
(మహాభారతము)

విలంబనామ సం॥ పుష్య శు॥ చతుర్థి

మంగళవారం

కాంగ్రెసు మహాసభ తీర్మానాలు

అఖిలభారత కాంగ్రెసు అరవైనాల్గవ మహాసభ పూర్వపు సమావేశములవలెనే "జయప్రదము"గా ముగిసినది తృతీయ ప్రణాళిక, భూమి సంస్కరణలు, అంతర్జాతీయ పరిస్థితులు మహాసభ చర్చల్లో ప్రాధాన్యము వహించినవి. భూమి సంస్కరణల విషయములో కాంగ్రెసు ఇప్పటికి ఖచ్చితమైన విధానాన్ని నిర్ణయించుకొన కలిగినది. పట్టాదారుల కమతాల విస్తీర్ణమునకు పరిమితి నిర్ణయించాలని మహాసభ తీర్మానించినది. మిగులు భూమిని గ్రామపంచాయతీల పరముచేసి, సహకార సంఘములద్వారా సాగుచేయించాలని మహాసభ ఆమోదించిన తీర్మానము సూచించుచున్నది భూమిపై హక్కు పంచాయతీలది. సాగుచేయవలసినది వ్యవసాయకూలీల సహకార సంఘములు! కాంగ్రెసు మహాసభ ఆమోదించిన సంస్కరణలు అమలు జరిగినప్పటికినీ సాగుచేసేవారికి భూమిపై హక్కు ఏర్పడదు. పట్టాదారులనుంచి 'మిగులు' భూమిని స్వాధీనము చేసుకొనుటకు మాత్రమే "దున్నేవారికే భూమి" అన్న సిద్ధాంతాన్ని కాంగ్రెసు అంగీకరించినట్లు కన్పిస్తున్నది భూములపై వ్యక్తుల స్వామ్యాన్ని తొలగించి సంస్థల స్వామ్యాన్ని నెలకొల్పడమే కాంగ్రెసు లక్ష్యమైనట్లు కన్పిస్తున్నది. కొన్ని ముఖ్యమైన పరిశ్రమలను జాతీయం చేసినట్లే భూమిని కూడా జాతీయం చేయడానికి కాంగ్రెసు నిర్ణయించుకున్నట్లు స్పష్టమవుతున్నది కాంగ్రెసు ఈ యథార్థమును స్పష్టంగా ప్రకటింపకలిగితే, సంస్థకు, నాయకులకూ ఎంతో గౌరవప్రదంగా వుండేది. అంతర్యాన్ని అవిధంగా వెల్లడించడానికి ఎంతో ధైర్యంకావాలి.

మహాసభ ఆమోదించిన భూమిసంస్కరణల తీర్మానాన్ని సమర్థించుచూ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, దేశీయాంగ వ్యవహారాలమంత్రి శ్రీ గోవింద వల్లభ పంత్ చేసిన ఉపన్యాసాలు సత్యమును వెల్లడించలేదు. యథార్థమునకు విరుద్ధముగా నున్నవి వీరి వాదము సహేతుకముగ లేదు భూమి విస్తీర్ణానికేపరిమితిగాని, భూమిపై వచ్చే ఆదాయానికి పరిమితి లేదని, వ్యవసాయదారులు ఇప్పటి ఆదాయాన్ని ఎన్నిరెట్లుగా అయినా వృద్ధిచేసుకొనవచ్చునని వీరు వాదిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు నిర్వహించుచున్న పంటల పోటీలవల్ల పరిమిత కమతములో ఎంతపంట - పంట గరిష్ఠ పరిమాణము - పండగలదో వెల్లడి అయినది పల్లపుసాగులో పున్న భూమినుంచిరాగల పైరు పరిమితమైనది పంట వ్యవసాయదారుల శక్తి యుక్తులమీదనే ఆధారపడలేదు అన్ని ప్రాంతాలలోను, వ్యవసాయదారులందరికి సమంగా సాగుసౌకర్యాలను ప్రభుత్వము ఈనాటికీ ఏర్పాటు చేయలేక పోయినది. పంటను అధికంగా పండించడానికి వ్యవసాయదారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా కల్పించిన సదుపాయాలు ఏమో శ్రీ నెహ్రూ, శ్రీ పంత్ వారి ప్రయోజనం కొరకైనా విచారించుకొనవలసి యుండెను ఈ వ్యవసాయ సంస్కరణల విషయంలో యుగస్లావియా, చైనాలలో జరిగిన ప్రయత్నాలను, ఆ ప్రయత్నాల ఫలితాలను భారతీయ-నాయకులు గమనించడం అవసరం. రష్యాలో కూడ, నాలుగు దశాబ్దాల అనంతరం, భూమి అమరకము, భూస్వామ్యసమస్యలు పూర్తిగా పరిష్కారము కాలేదు.

భూమి అమరకము, భూస్వామ్యముల విషయములో సంస్కరణలను రూపొందించడము, విధానాలు నిర్ణయించడము సులభమే కాని, ఆ సంస్కరణలను అమలుజరపడంలోనే అన్ని సమస్యలు ఉత్పన్నము అవుతవి కమతములను పరిమితము చేయుటవల్ల రైతులు వెనుకటి ఆదాయాన్ని సంపాదించుటకు ఎక్కువ పట్టుదలతో ఉత్సాహంతో పనిచేయగలరని దేశీయాంగమంత్రి శ్రీ గోవింద వల్లభ పంత్ అభిప్రాయపడినారు ఈ అభిప్రాయము సరియైనది గాదని సంస్కరణలు అమలుజరిగిన తరువాత తెలియగలదు. నాగపూరు మహాసభ ఆమోదించిన తీర్మానముతో భూమి సంస్కరణల సమస్య పరిష్కారమైపోయినదని భావించుట కేవలం ఆత్మవంచనే అవుతుంది.

విదేశాంగ వ్యవహారాలపై అరవైనాల్గవ కాంగ్రెసు మహాసభ ఆమోదించిన తీర్మానములో కొత్తదనము ఏమీ లేదు వుండవలసిన అవసరముగాని, వుండడానికి అవకాశముగాని లేదు కాశ్మీరు, గోవాల విషయంలో ప్రభుత్వ విధానాన్ని ప్రధానమంత్రి, రక్షణశాఖా మంత్రి, దేశీయాంగ వ్యవహారాల మంత్రి వివరించారు ప్రభుత్వం ఈ సమస్యల విషయంలో అనుసరిస్తున్న విధానాలను కాంగ్రెసు మహాసభ ఆమోదించినది. పాకిస్తాన్ విషయంలో భారతప్రభుత్వం అనుసరింపదలచిన విధానాన్ని శ్రీ నెహ్రూ వివరించారు మొత్తంమీద కాంగ్రెసు మహాసభ ఆమోదించిన తీర్మానాలు ప్రజలను ఉత్సాహపరిచేవిగాని, ఉత్తేజపరిచేవిగా గానిలేవని చెప్పక తప్పదు.

పాకిస్తాన్‌కు తారా సింగ్ ప్రయాణం

నాన్‌కానా సాహెబ్‌లో ప్రార్థనలకు

అమృత్‌సర్, జనవరి 12: పంజాబ్ విధాన్‌సభ ఈ మధ్య ఆమోదించిన గురుద్వారా పరబంధనిల్లును వ్యతిరేకంగా దండు యాత్రయాత్రం పనిపెట్టుకొని, అది జయప్రదం అయ్యేందుకుగాను మాస్టర్ తారాసింహ్ లోను, డెప్రోసాహెబ్‌లోను ప్రారథనలు చేసి రావడానికి మాస్టర్ తారాసింగ్ పాకిస్తాన్‌కు బయలుదేరివెళ్లారు

ఈ రెండుపాకిస్తాన్‌లోయున్నాయి పాకిస్తాన్‌లో తానుసోరు ఎతనినమాస్టర్ తారాసింగ్ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

తుపాకి కాల్పులలో సైనికుల అభ్యాసం

ప్రజలకు హెచ్చరిక

హైదరాబాదు, జనవరి 9:—ఈ రోజుదాని అప్పుడప్పుడు తుపాకికాల్పుల అభ్యాసం చేయటానికి భారత సైన్యానికి చెందిన ఆర్టిలరీ దళాలను ప్రభుత్వం అనుమతించింది అభ్యాసం జరిగే ప్రాంతంలోకి ఎవ్వరూ పోరాదు సైన్యం ఉపయోగించిన పాడైన సామగ్రిని ఎవరూ తాకరాదు ఈదిశపట్ల కాల్పుల అభ్యాసం జరుగుతుంది!

ఉత్తరం:—హైదరాబాదు జిల్లా జగనూడ అద్దాన్‌పల్లి, ఉప్పుమర్రి, నల్లగొండ జిల్లా మునిలాబాద్, బుందకాడిపల్లి, ప్యారారం, చీటిమామిడి

తూర్పు:—నల్లగొండ జిల్లా నూతనపల్లి, మరియాల, దాతరపల్లి, ఫకీర్‌గూడ సుద్దుపల్లి, జయసేపల్లి

దక్షిణం—నల్లగొండ జిల్లా కొండమాడుగు, సుహాదేపురం, జమీలాపేట హైదరాబాదు జిల్లా ఖుదేపాషాగూడా కిసర, చిర్యాల, అహ్మద్‌గూడ, కంపెగూడ, ఖాప్రా.

పడమర—హైదరాబాదు జిల్లా సింగాయపల్లి, తూముకుంట, పామియార్ పేట.

అభ్యాస సమయంలో ఖాళీ చేయవలసిన గ్రామాలు:—

హైదరాబాదుజిల్లా:—ఉప్పరపల్లి, బొమరాజుపేట, పొన్నాల, హుస్సార్ ఎలి, కేశవపురం, అంకిరెడ్డిపల్లి, కండేవరసంపల్లి, యాదగిరిపల్లి, తిమ్మాయిపల్లి, ధర్మారం అంతాయపలి చుర్కాపురం, హరిదానుపలి, చెన్నాపురం, బొప్పమూరు పరిహద్దు ప్రాంతములో ఉండే ఇంకే గ్రామమైనా

నల్లగొండ జిలా—జలాల్‌పురం, తూముకుంట, రామలింగం పలి, కొజపేట, మరియాల, రంగాపురం, రామవరం, ధర్మారెడిపల్లి, హాజీపురం, మెసిరెడిపల్లి, మలారం రహీంఖానాపేట తిరుమంగిరి, నాగినేనిపల్లి, పర్వతిపురం జనుపల్లి అభ్యాసప్రాంతంలో వుండే ఇతర గ్రామమేదైనా.

అభ్యాసం జరిగే ప్రాంతం పరిహద్దు మీదగల బావులు ఆ సమయంలో ఉపయోగించటానికి వీలుండదు

ఎన్. జి. ఓ. ల సంఘ ప్రకటనపై ఆక్షేపణ

రాష్ట్రప్రభుత్వ తాఖీదు

హైదరాబాదు, జనవరి 11

నాన్ గజెటెడ్ ఉద్యోగులసంఘం గతివారంలో చేసిన సంఘ నిపార్టులలో చేసిన ప్రకటన దృష్ట్యా ఈ సంఘానికి లభింపజేసిన గుర్తింపును ఎందుకు ఉపసంహరించరాదో సంజాయిషీ చెప్పవలసిందని రాష్ట్ర ప్రభుత్వం తాఖీదు పంపించింది సంఘ కార్యదర్శి శ్రీ ఎ శ్రీరాములు తెల్పారు.

నికింద్రాబాదు, హైదరాబాదు నాన్ గజెటెడ్ ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ శ్రీరాములు ఈ విషయాన్ని వెల్లడించారు

చేతన సంఘ నిపార్టులవల కలిగే అవకతవకలను వివరించడానికి ఉద్యోగుల సంఘం ముఖ్యమంత్రిని కలుసుకోవడానికి అనుమతి కోరించినీ అందుకు వారు విరాకరించారనీ, ప్రజాస్వామ్యంలో అనుసరణీయమైన పద్ధతులకు ఈచర్య వ్యతిరేకంగా ఉన్నదనీ సంఘం గతివారం ప్రకటించింది ప్రభుత్వానికి సంఘం ఒక విజ్ఞప్తిపత్రాన్ని సమర్పించి ఈసలాఖరులోగా దానిని ఆమోదించాలని సూచించినబు కూడా ప్రకటనలో ఉంది

ఉద్యోగి సంఘాల కార్యాచరణ సంఘం ప్రభుత్వం పంపిన తాఖీదు విషయమై ఆలోచిస్తోందని శ్రీ శ్రీరాములు చెప్పారు

వైద్యులకు రాష్ట్రపతి హితవు

బొంబాయిలో ఎస్. కే. పాటిల్ ధాం ప్రారంభం

బొంబాయి, జనవరి 11 దేశంలో వైద్యులంతా రోగుల సేవకోసం తమ జీవితాలను ఉపయోగించాలని రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ నేడు మాటుంగాలో ఎస్ కే పాటిల్ ఆరోగ్య ధాంను ప్రారంభిస్తూ అన్నారు.

ఈ భవనం తలుపులు తెరవడానికి ఉపయోగించిన బెండితాళం తెచ్చిన తెలుపులకు వేసిన బెండితాళాన్ని వేలంవేయగా 5000 రూపాయలు వచ్చాయి. ఆ రాష్ట్రపతి ఆ డబ్బును ఆరోగ్యధాం అధికారులకు ఇచ్చేశారు

అంగవికలులకు ఆయాపనులలో శిక్షణ ఇవ్వడానికి భారతసేవక్ సమాజం వారు పెట్టిన సదనాన్ని, అనంద కేంద్రాన్ని రాష్ట్రపతి సందర్శించారు ఈ రెండు కేంద్రాలకూ ఒకదానికి రు 500 లు, ఇంకోదానికి రు 250 లు విరాళం ఇచ్చారు

నికలాంగన దనంలో బహుమతులు పంచి పెడుతున్న ప్పుడు బహుమతిని అందుకోడానికి వస్తున్న కుష్ఠవాడు, పడిపోయాడు రాష్ట్రపతి అతిథి లేదితీద్దామని పడుతూవుండగా ఇతరులువచ్చి అతిథి లేదదీసి, రాష్ట్రపతిదగరకు తీసుకువచ్చారు. రాష్ట్రపతి అతనితో కరచాలనంచేసి, బహుమతిని ఇచ్చారు.

బొంబాయి గవర్నరుతోగూడా నేడు రాష్ట్రపతి ఎలిఫెంటు గుహలను సందర్శించివచ్చారు

గణితబ్రహ్మశ్రీ సంజీవ రాయశర్మ ప్రతిభ

తెలుగు భాషా సమితి అధ్యర్యాన ప్రదర్శన

మద్రాసు, జనవరి 12 శనివారం సాయంత్రం శ్రీ కొంతి రామమూర్తి అధ్యక్షతన తెలుగు భాషా సమితి ఏర్పాటుచేసిన సమావేశంలో గణిత బ్రహ్మ శ్రీ ఎల్ సంజీవరాయ శర్మ గణితవిద్యా ప్రదర్శనం చేశారు సభికులు బొంబాయికి చెందిన దేవదత్తర్, డా॥ ఎ వరసింగరావు, కళాశాలలనుండి గణిత శాస్త్రోపన్యాసకులు అనేకులు హాజరయ్యారు.

శ్రీ శర్మగారు కొంతసేపు ఫిడేలు వాయించారు సభ్యులు ఆడిగిన అనేక కఠిన సమస్యలకు పరిష్కారం సమాధానాలు నిచ్చారు దాదాపు ఇరవై అంకెలున్న సంఖ్యల స్క్వేర్ రూటు, క్యూబ్ రూట్ లను కనిపెట్టడం, ఫోకస్సు కనుక్కోవడం, అనేక సంఖ్యారాశి క్రింద ఇంగితము లేదీలను సరియైన పద్ధతి, వార, పక్షత్రి, తెలుగు సంవత్సరాలను చెప్పడం మొదలైన అనేకవిద్యలు ప్రదర్శించారు

అధ్యక్షులు రామమూర్తిగారు మాట్లాడుతూ సంజీవరాయ శర్మగారి శక్తియుక్తుల నుగడించారు "శర్మగారు లెక్కలు చేసుకొన్నారు, మనమూ చేసుకొన్నాము ఆయన చేసినంత త్వరగా మనము చేయలేము ఆయన అంధులై వుండి ఇంత త్వరగా లెక్కలను ఎలా చేయ గలుతున్నారో తెలుసుకోవడం అత్యవసరం" అన్నారు. అంకెలు మనదేశంలోనే పుట్టాయనీ, అంతకు ముందు రోమనులు వి, యక్స్ అనే సంకేతాలను ఉపయోగించేవారనీ శ్రీ రామమూర్తి అన్నారు

సమితి కార్యదర్శి శ్రీ పోటూరి సత్యనారాయణ "సంజీవరాయ శర్మగారు దాదాపు 80 సంవత్సరాల మంచీయీ గణితశాస్త్ర ప్రదర్శనలు చేస్తున్నారు. అంటే వీరికి బాల్యంనుంచి ఈ శక్తి ఈశ్వరుడిచ్చిండు. మనస్సు అన్నిటికంటే వేగంగా పరిగెత్తగలదు అంతి వేగంగల మనస్సులో శ్రీ శర్మగారు జాణాణిజోడించి ఇంతి అపరిమితమైన శక్తిని సంపాదించారు వీరికి నేత్రాలు రెండు లేకపోయినా వీరి మనోనేత్రం చాలగొప్పది వీరికి "ఫాలనేత్రుడు" అని బిగుదులు నే సమంజసముగా వుంటుంది" అన్నారు సంజీవరాయ శర్మగారివంట ప్రతిభాశాలురు ఉన్నారన్న విషయం కేంద్రప్రభుత్వం వారికిగాని మన రాష్ట్రప్రభుత్వమువారికిగాని తెలియకపోతే తెలియదనీ, శ్రీ శర్మగారు ఇటువంటి కవజీవితం గడపడం మనదేశానికి గురుదృష్టమనీఅన్నారు "ఇన్నియాంత్రిక పోలిభ్యాలున్నా కాలంలో కూడా ప్రభుత్వపు లెక్కలూ, ఆడిట్ రిపోర్టులూ తప్పులతో వస్తుంటాయి శ్రీ శర్మగారిలాంటివారు ప్రభుత్వపు అర్థశాఖ వారికి ఎంతో ఉపకరించవచ్చు. వీరు లెక్కలుచేసే విధానంలో ఒక సూతి పత్తి ఉంది వీరిని విశ్వవిద్యాలయాలు ఉపయోగించుకొని కొంతమందికి తర్ఫీదు ఇప్పిస్తే వారు తప్పక దేశానికి ఉపయోగపడతారు శ్రీ సంజీవరాయశర్మగారు విదేశాలకు కూడా పోయిరావాలని అనుకుంటున్నారు శ్రీ శర్మగారు ఇతరశాఖలలో తమ ప్రతిభను ప్రదర్శించే వారి గౌరవమే కాకుండా మనదేశ గౌరవం కూడా పెంపొందుతుంది రాష్ట్రప్రభుత్వం, భారతప్రభుత్వం ఈ విషయంలో శ్రద్ధవహించడం అవసరం" అని శ్రీ సత్యనారాయణగారు అన్నారు

డా॥ ఎ వరసింగరావుగారు శర్మగారి ప్రతిభా విశేషాల నుగడిస్తూ "ఇంత సులువుగా ఎంతో పెద్ద సంఖ్యల సేనా, కమతర సమస్యలసేనా చెప్పడము మనోబలానికి ఎంతకీర్తి ఉన్నదో రుజువు అగుచున్నది మనము ఏ విషయము మీదనైనా ఎక్కువగనూ అదే పనిగా ఆలోచనలు సల్పినయెడల వానిలో ప్రతిభ రావడానికి ఎట్టి సందేహము లేదు ఈ యంత్రి యుగములో సులువుగా లెక్కలు కటడానికి ఎన్నో తయారవుతున్నవి. వాటితో మనము పోటీపడలేకపోయినా మనశ్శక్తిద్వారా ఎంతటి అసాధ్యములైన విషయములనైనా సాధించుటానికి అవకాశము ఉంది" అన్నారు

సమితి సంస్కృతిశాఖ కార్యదర్శి శ్రీ పండిరి మలికార్జునరావుగారు వందన సమర్పణచేశారు.

స్త్రీజనాభ్యుదయం

దేశాభివృద్ధికి ప్రధానం అని శ్రీ నెహ్రూ సూచన

అభియంకనగర్, జనవరి 11: దేశాభివృద్ధికి స్త్రీజనాభ్యుదయం అత్యంత ప్రధానమని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు చెప్పారు

కాంగ్రెసు మహిళాశాఖ ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీ నెహ్రూ ఇలా అన్నారు: "స్త్రీలు తమ అభ్యుదయానికి అధికంగా తమపైనే ఆధారపడవలసి ఉన్నది. స్వయంస్థితిలోనే వారు ఎప్పటికి అయినా స్వతంత్రంగా నిలబడగలిగినపక్షానే మనుషులుగా ఈవాడు దేశంలో ఆరికంగా సామాజికంగా విషయం తీసుకొనిరావలసిన అవసరం ఉన్నది. సామాజిక విషయంలో స్త్రీలు భువనమైనపాత్ర నిర్వహించగలరు"

ఈ సమావేశానికి శ్రీమతి ఇందిరా గాంధీ అధ్యక్షత వహించారు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యస్. ఎస్. మజుందార్ కూడా మాట్లాడారు.

మనపరిపాలనా విధానం: దాని చరిత్ర సమస్యలు

1857 లో 'సిపాయి విద్రోహ' తరువాత ప్రసంగమంతటికీ పెద్ద వ్యాపారసంస్థ అయిన ఈస్టిండియా కంపెనీ మూతపడింది, దేశపాలనాధికారం బ్రిటిషు సింహాసనంపై ఆధీనపరచుకుంది అప్పటికే పరవసగా పరిపాలించిన గవర్నర్ జనరలులందరూ భారతదేశంలో పరిపాలనాయంత్రాంగానికి గట్టి పునాదులు నిర్మించారు భారతదేశంలో తమ స్వప్రయోజనాలు చూడటానికి మహామేధావులు ఏజంటులుగా దొరికినందుకు కంపెనీ వారద్రుష్టవంతులు. కాదు బొంగరం లేక గందరగోళంగా ఉన్న స్థితినుంచి ఆదరణ యోగ్యమైన ప్రభుత్వ విధానమును రూపొందించిన ఘనత వీరికి దక్కింది వారిపేర్లు తలిచినవారికి లేస్తుంది! ఉదాహరణకు కారన్‌వాలిస్‌ను తీసుకుందాం 'రెవిన్యూ విధానము'ను మొదటగా ప్రవేశపెట్టినియన. 'ఇండియన్ సివిల్ సర్వీస్' 'ఇండియన్ పోలీస్ సర్వీస్' ను ప్రారంభించిందీయన జిల్లాల వారీగా పరిపాలనా విధానమును విభజించినతీరు అప్పటికున్న స్థితినిబట్టి, 1857 నుండి పరిపాలన ఇంకా వృద్ధి చెంది, అత్యున్నతి పొందర్యిమును చేకూర్చుకున్నది

ఇప్పటికిపరిపాలనవిస్థితినిచేయకుండా మా దాం భారత పరిపాలకారంగంలో 'సెక్రటరీ ఆఫ్ స్టేట్' ఉన్న శాఖాధికార సర్వాధికారము అతనిది. భారతదేశంలో అదాయాన్ని, పరిపాలనను అజమాయిషీచేసే అధికారం ఆయనది. బ్రిటిష్ పార్లమెంటుకులోబడి ఈయన వ్యవహరిస్తాడు ఈయన తర్వాతి గవర్నరు జనరల్ ఈయనకు సహాయం చేయటానికి ఏడుగురు సభ్యులుగల ఎగిక్యూటివ్ కౌన్సిల్ ఉండేది ఇక్కడి ప్రభుత్వ యంత్రాంగానికి ఈయన తలమానికమువంటివాడు. అయితే ఈయనకు గల అధికారాలు చాలా స్వల్పం. విశాల భూభాగం పాలించే బాధ్యతతో వహించినప్పటికీ-ఆ కాలంలో బర్మాకూడా ఇండియాలో ఒకభాగమే-పెలకు రు 1 250 మించిన వేతనంమీద ఏలాధికారినీ నియమించేహక్కు ఈయనకు లేదు

ఒకరి తరువాత ఒకరుగా ఈగవర్నర్ జనరలు లండను బిట్‌హాల్‌లో వారి యజమానులనుంచి పొందిన మర్యాదనులార్ కర్జన్ వర్ణించాడు "గవర్నర్లు, గవర్నరు జనరలులు, రాజప్రతినిధులుగా ఇక్కడ పనిచేసినవారు, మనం ఎరిగున్నవారి సంగతిది - క్లయివ్ తనపై వచ్చిన పత్తిడినరతాళోర్పి, ఇంగ్లండుకు చేరిన తరువాత, ఆత్మహత్య చేసుకున్నాడు. వారన్ హేస్టింగ్సును విచారించి, ఇక్కడ ఉండగానే పదభ్రష్టుణిచేసి, రజీనామా ఇవ్వమని పత్తిడిచేసి, తీరా ఇంగ్లండ్ చేరగానే ఆయనమీద ఒక పెద్దవిచారణ జరిపించారు-ఇది చరిత్రలో ఒక పెద్ద మోసం; వెలెస్లీ మీద ఒక బహిరంగ విచారణ జరిపి, వెనక్కు పిలిపించారు ఆయన కొందలో తిప్పించుకునని నిర్దోషిగా బయటపడ్డాడు, ఒక రాజకీయ కుట్ర ఫలితంగా మొదటి లార్డు మింటో పదచ్యుతుడైనాడు; పదవీ విరమణానంతరం లార్ హేస్టింగ్సును కఠినంగా విచారించారు; పకోలంలో రాజీనామా చేసి ఆమ్‌హారస్ బర్తరఫ్‌ను తిప్పించుకున్నాడు; అదిగట్టి పట్టుకుండా ఆకండ్ రజీనామా చేశాడు; ఎలెన్‌బరో వెనుకకు పిలువబడి అగౌరవానికి గురియైనాడు; దేశాంతఖాతాలో ఏకీభవించలేక వారెన్ బ్రూక్ ఉద్యోగ విరమణ చేశాడు; జనరల్ ఎన్నికలు కారణంగా లిటన్‌కూడా అదే మార్గమునుసరించాడు; తరువాత రెండవసారిగా వచ్చిన రాజప్రతినిధికూడా భారతి పరిపాలనా విధానంలోని ఒక ప్రాథమిక విషయంలో బ్రిటిష్ మంత్రివరం తనను, తన కవున్సిల్ నూకూడా త్రోసి రాజన్నందుకు—తిరుపరి బహిరంగ విచారణలో ఇతడు చేసింది సబబని నిరూపించబడింది—అదే విధంగా ఉద్యోగంనుండి విరమించాడు" వీరందరికీ ఇండియా ఎంతయో ఋణపడి ఉంది. ఉన్నతాధికారంలో ఉన్నవారు పడుచుకోవలసిన మార్గానికి వీరిని ఉదాహరణగా తీసుకోవచ్చు

గవర్నరు జనరల్ ఎగిక్యూటివ్ కవున్సిల్‌లో, సేనాధిపతితో సహా ఏడుగురు సభ్యులుండేవారు. ఈ ఏడుగురూ ఇండియా ప్రభుత్వములోని ఏడు శాఖలను చూసూ ఉండేవారు ఇండియాలోని సంస్థానాలు, విదేశీ వ్యవహారములనురాజప్రతినిధిస్వయంగా పరిపాలించేవాడు. దేశాంగ వ్యవహారాల శాఖలో రేసు 1914 లో చేరాడు. ఆ శాఖచేసే పనులు కొన్ని వివరిస్తాను దేశంలో శాంతి భద్రతల రక్షణ దీని ముఖ్యవిధి; ఐ సి ఎస్, ఐ పి ఎస్ లాంటివి దీని అధికారంలో ఉండేవి; ఖైదీలు జైలు, ఛీఫ్ కమిషనర్ ప్రాంతాలు దీని పాలనలో ఉండేవి. ఈ పని అంతా చూచే బాధ్యత ఈ శాఖనుచూసే ఎగిక్యూటివ్ సభ్యుడికి, ఈ శాఖ కార్యదర్శి, ఒక ఉపకార్యదర్శి, ఇంకో సహాయ కార్యదర్శికి అప్పగించబడేది.

ప్రభుత్వోద్యోగుల సంఖ్యలో భయంకరమైన పెరుగుదల

ఐ సి ఎస్; సభ్యుడుగా ఉండి, దేశాంగ వ్యవహారములకు జాయింటు గవర్నర్ జనరల్ ఎగిక్యూటివ్ కవున్సిల్ సభ్యుడుగా పనిచేసి విరమించిన ప్రతిభావంతుడైన జాన్ మిస్రాయిను గవర్నర్ కార్డ్ 1958 లో ఇక్కడకు పని

శ్రీ వి. పి. మీనన్

మీద వచ్చాడు తానుచూచిన దాన్ని గురించీ, 'భారత ప్రభుత్వ విధానము' గురించీ ఆయన ఇలా విమర్శించాడు: "1985 లో నేను పనిచేసే రాష్ట్రం నుంచి ఇండియా ప్రభుత్వశాఖలనన్నిటినీ పునరుద్ధరించుటకు ఆయిగురు రెండవతరగతి ఛీఫ్‌కమీషనర్లుండేవారు

1919 లో చేయబడిన సంస్కరణలు కొన్నిశాఖల పరిపాలనను మంత్రులకప్పగించినవి మిగిలినశాఖలు కౌన్సిల్ సలహాతో గవర్నరు పాలించేవాడు ఇది ద్వంద్వ ప్రభుత్వవిధానము అని పేరు పొందింది 1935 లో వచ్చిన సంస్కరణలవల్ల రాష్ట్రప్రభుత్వానికి సంబంధించినంతవరకు అన్నిశాఖలు మంత్రుల పరమైనవి 1919 సంస్కరణల వల్ల కాని, 1935 సంస్కరణల వలగాని కేంద్ర ప్రభుత్వవిధానంలో ఏ మంత్రి మార్పు రాలేదు

కేంద్రంలోను, రాష్ట్రాలలోను ప్రభుత్వప్రధాన కార్యాలయాలను ముఖ్యంగా ఐ సి ఎస్ అధికారులు నడిపించేవారు రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయంలో పనులను సమన్వయించే అధికారం ప్రధాన కార్యదర్శికి కేంద్రంలో విశాఖ కార్యాశాఖ స్వతంత్రంగా వ్యవహరించేది విధాన నిర్ణయానికి సంబంధించిన ప్రధాన విషయాలు సమన్వయించే పని ఎగ్జిక్యూటివ్ కవున్సిల్‌ది జేనాకంతిమహాసంఘం ఏర్పరచిన ఐ. ఎమ్ ఎస్, ఐ ఎఫ్ ఎస్ వ్యవసాయశాఖ, దేశీయ ఇంజినీరింగ వ్యవహారాలకు చేర్పరుచు శాఖలు వుండేవి ఏటిని సెక్రటరీ ఆఫ్ స్టేట్ అజ్ఞానుసారి చేసేవారు సంపాదాశాఖ, విదేశాంగ వ్యవహారాలు చూచేందుకు కూడా ప్రత్యేక శాఖలు ఏర్పాటు చేశారు యోగ్యత, పరిపాలనానుభవము అన్ని అంతస్తులలోను ప్రధానంగా చూడబడేది తగినంత అనుభవం పరిపాలనలో సంపాదించే ఏ 'ఐ సి. ఎస్' అధికారికలేకరుగా ఖాయంచేయబడే వాడుకాడు. ఏ 'ఐ సి. ఎస్' అధికారికైనా మొదటి మూడు, నాలుగు సంవత్సరాలు శిక్షణా కాలం కింద కడిచిపోయేదికి ఆ తరువాతే బాధ్యత అప్పగించటం జరుగేది ముఖ్యమైన స్థానాలలో చాలా అనుభవంగల అధికారులనే నియమించేవారు. రాష్ట్ర, కేంద్ర సెక్రటరియేట్‌లలో ఎక్కడైనా ఇదేపద్ధతి అనుసరించేవారు.

2

స్వాతంత్ర్యానంతర సమస్యలు

ప్రథమ ప్రపంచసంగ్రామ కాలం నుండి మన పరిపాలనా విధానం ఎలావృద్ధి అయినదో చెప్పటమే నా ఉద్దేశం. ఇప్పుడు మన పరిపాలనా యంత్రాంగం 2 ప్రపంచ సంగ్రామాల తాకిడి తిలకు నిర్వహించి, ఈ పరుయానికి రాజకీయ స్వాతంత్ర్యంతోపాటు ఆందోళన సమ్మురంగా సాగకారంభించిన ద్వితీయ ప్రపంచ సంగ్రామకాలంలో ప్రభుత్వ ఉద్యోగాలకు కొత్తవారిని తీసుకోటం పూర్తిగా ఆగిపోయింది ప్రభుత్వోద్యోగులకు కొలువులన్నీ అప్పచేశారు. అధికారం చెతులు మారేవాటికి ఉద్యోగంలో ఉన్న అధికారులందరూ మంచి అనుభవజ్ఞులు.

అధికార మార్పిడి (స్వాతంత్ర్యం వచ్చిన) వాటికి, 1 150 మంది ఐ సి. ఎస్ అధికారులూ, ఇంచుమించుగా అంతమంది ఇండియన్ పోలీసు అధికారులు (ఐ పి ఎస్) ఉండేవారు. శేష విభజన, పరిపాలనాయంత్రం ఆనే 'ఉక్కు చట్రాన్ని' విరగకొట్టింది. బ్రిటిషు అధికారులలో అత్యధికులు కోరి ఉద్యోగ విరమణ చేశారు వీలయినంత వరకు మనముస్లిమీయ అధికారులను పాకిస్తాన్ తీసుకుంది ఇహ ఇండియాకు మిగిలింది 450 మంది ఐ సి. ఎస్ అధికారులు, మరి కొందరు ఇక్కడ ఉండనిచ్చగించిన బ్రిటిష్ అధికారులూను ఐ. పి ఎస్. అధికారుల విషయంలోను పరిస్థితి ఇంచుమించు అంతగానే ఉంది. కాని రాష్ట్రశాఖలలోను ఇతర అనుబంధ ప్రభుత్వ శాఖల్లోను మంచి అధికారులుండటం, కేంద్రంలో సమర్థమైన సెక్రటరియేట్ ఉండటం మన అదృష్టం అనవచ్చు.

సర్దార్ పటేల్ ప్రతిభ

దేశ విభజనవల ఐయిదేరిన సమస్యలు చాలా భయంకరంగా ఉండేది అందులోనూ పంజాబ్, ఢిల్లీ, సంయుక్త పరగణాలు, బెంగాల్ విషయంలో ఇది మరి సత్యం. కొందరికుల రాళ్ళ, దానితో పాటు జరిగిన రక్తపాతం దేశం ఉనికినే కదలించివేసినే వేమోవన్నంతగా భయపెట్టగా కాని ప్రభుత్వం ఆ సమస్యను చక్కగా ఎగురొక్కింది. ఢిల్లీలో పరిస్థితి చాలా కష్టసాధ్యమై, కేంద్రం స్వయంగా దాన్నెదుర్కోవలసి వచ్చింది సిహెచ్. భాభా అధ్యక్షతన ఒక ప్రత్యేకాధికారసంఘం నియమించ బడ్డది ఆ గదులోజులు తెలుచుకొని, గతిలోకి ఒకసారి తేరిపారచూస్తే, ముఖ్యంగా గమనింపతగ్గ విషయం ఒకటుంది: అదే మంత్రివరం నుంచి, ప్రత్యేకించి వల్లభాయ్ పటేల్ నుంచి, లభించిన ఉత్సాహము, సహాయ సహకారాలూను ఒక పద్ధతింటూ నిర్ణయించిన తరువాత మళ్లీ దాని అమలు సందర్భంలో అడ్డురాని వారిలో ఆయన ఒకడు. అసలు మంత్రి పని ఏమిటయ్యా అంటే ప్రజలకు ఏది మంచో, ఏది చెడో నిర్ణయించి తన క్రింది అధికారులకు చెప్పటమే. శ్రీ పటేల్‌కు పరిపాలనగురించి చాలా తెలుసు; ప్రతి సమస్యను ఎలా ఎదుర్కోవాలో కూడా ఆయనకు తెలుసు. నిజానికి, ప్రతి ఐ. సి ఎస్, ఐ పి ఎస్ ఆఫీసరూ ఈ పలుకు బడిగల

(రేపు చదవండి)

సంయుక్త అరబ్ రిపబ్లిక్‌లో కమ్యూనిస్టుల అరెస్టుపట్ల క్రుశ్చేవ్ నిరసన

కమ్యూనిజంపై నాజర్ భావాలు

రచన
బ్రైస్ కె. అడమ్

సోవియట్ రష్యాలో తన

మన పరిపాలనా విధానం

(4 వ పేజీ తరువాయి)

తిన పారితోషికాలకు పరిపాలనావిషయాల్లో కలుగచేసుకోవలసి వస్తుందేమోనని పరార్ పటేల్ చాలా ఆందోళనపడేవారు, కాని అలా జోక్యం చేసుకోవటం అన్ని రాష్ట్రాలలోను తిరిగి తిరిగి భేదాలతో జరుగుతూ వచ్చింది. జిలా అధికారి ఏదైనా మంచిపని చేసినా అతనికి గణింపులేగు తరుచుగా జిలాలోని రాజకీయవరులవారు అతనిమీద పంపే రిపోర్టులాధారంగా విచారించబడుతున్నాడు.

లంచగొండులైన అధికారులపై ఆయా ప్రభుత్వాలు తీసుకున్న చర్యలనుగురించిన వార్తలు మనకు తెలుస్తూ ఉంటాయి. ఈ ప్రకటనలు ప్రజలలో అధికారులందరూ లంచగొండులనే అభిప్రాయాన్ని కలుగచేస్తూ ఉంటాయి. లంచగొండులైన అధికారులను శిక్షించవలసిందే. ఈ విధమైన ప్రచారం మాత్రం ప్రభుత్వ యంత్రాంగాన్ని అగౌరవపరుచుతుందని నా నమ్మకం. తప్పుగా నిజానికి లంచగొండితనం ప్రభుత్వోద్యోగుల కొక్కరికే సంబంధించిన విషయంగాగు ఒక సందర్భంలో లంచగొండులుగా రిపబ్లికులు కొందరిపై చర్య జరిపించవలసిందిగా పరార్ పటేల్ ఆజ్ఞాపించటం నేనెరుగుదును. అందుకు చర్యలు జరిపడంగూడా ప్రారంభమైంది. కాని పటేల్ మరణంతో వాటన్నిటినీ రద్దు చేశారు. ఇటువంటి పెద్దమనుషులు ఒకరు ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేసి బందుకు జారీచేయబడిన జామీనుపై పిల్లేని వారంటును తప్పించుకోటానికి పరారీ అయినారు. రాజకీయవాదిని నేను మాత్రమేనని కాదు ఎన్నికయ్యేందుకు అతడు పెట్టే మొత్తం ఖర్చును చూడండి! నేనూ, గౌరవప్రదమైన వారు కొందరున్నారని ఎరుగుదును. కాని, రాజకీయ పార్టీలకు చెందిన వారుగాగాని, స్వతంత్రులుగాగాని పోటీచేసే అభ్యర్థులు వయోజన ఓటింగులో గెలిచేందుకు చేసే ఖర్చుల హద్దులు మీరుతున్నాయి. తమమాత్రం ఆదాయం కలిగి పోటీచేయదగు అభ్యర్థులకు అవకాశాలు శూన్యమై పోయినాయి. ఎక్కడమాచిన డబ్బు ప్రధానపాత్ర వహిస్తున్నది! మనం జాగ్రత్త పడకపోతే ఇది మన సైతిక, ఆధ్యాత్మిక విలువలను నాశనం చేస్తుంది.

గవర్నరుకు పట్టినగ్రహణం

